SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

కోడియూకలిప్టస్ ఆయిల్
కోడియూకలిప్టస్ ఆయిల్ అన్ని రోగులకు ఎల్లప్పుడూ వాడండి. ఒక గ్రోసుకు 8 పీసులు ఉచితము. మూడు గ్రోసులకు 36 పీసులు ఉచితము. డజనురు.6.25
గ్రోసు రు. 74—00. డిస్ట్రిబ్యూటర్స్—
ఎం.వి.కె.నాగేశ్వరరావు&కో,నీలపవరం(ప.గో)

803716

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక
చందా రేటు
దినపత్రికవిడిప్రతి—15పై. ఆదివారపుపత్రిక—18పై
(ఆదివారం పంచికతోసహా) పోస్టుద్వారా
రూ.పై. రూ.పై.
సంవత్సరం — 63—00 | 3 నెలలు — 15—75
6 నెలలు — 31—50 | నెలకు — 5—25
సేవేజరు, ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ బుధవారం 9-6-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 69 6 పుటలు 15 పైసలు

వెనుకబడినప్రాంతంగా తెలంగాణాలో విద్యుదభివృద్ధిపట్ల కేంద్రంశ్రద్ధ

లోక్‌సభలో కె. ఎల్. రావు ప్రకటన

వచ్చే ప్రణాళిక కాలంలో కొత్తగూడెం ధర్మల్ కేంద్రం విస్తరణ : తెలంగాణాకు విద్యుత్ సరఫరాపై ఎస్. బి. గిరికి, డాక్టర్ రావుకు ఘర్షణ

న్యూఢిల్లీ, జూన్ 8 :

తెలంగాణా ప్రాంతానికి విద్యుత్ సరఫరా అభివృద్ధిపైనేనా లోక్‌సభలో ఒక తెలంగాణా సభ్యునికి, నీ పార్టీ దళ, విద్యుత్ శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు ఘర్షణ జరిగింది.

నాలుగవ ప్రణాళికలో గ్రామీణ విద్యుదీకరణకు సంబంధించిన ప్రశ్నలకు డాక్టర్ రావు సమాధానాలు ఘూండగా, శ్రీ ఎస్. బి. గిరి ప్రశ్నవేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను మొత్తంగా తీసుకొని చూస్తే, తెలంగాణా ప్రాంతంలో విద్యుత్ సరఫరా తగినంతగా అభివృద్ధి చెందలేదన్నారు. కనీసం రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలోని విద్యుదీకరణ జరిగిన గ్రామాల సిష్పత్తిలో తెలంగాణాలోని గ్రామాలకు ఎంత శీఘ్రంగా విద్యుత్ సరఫరా చేయగలరని ఆయన ప్రశ్నించారు.

డాక్టర్ రావు జవాబిస్తూ, ఈ నిందారోపణ అసంబద్ధమైనదనీ, దీనికి తాము తీవ్ర నిరసన తెలియ జేస్తున్నామనీ చెప్పారు. తెలంగాణా అభివృద్ధి జరగాలని కోరే పద్ధతి ఇది కాదన్నారు.

శ్రీ గిరి : తెలంగాణాను నిర్లక్ష్యం చేశారన్న విషయం యదార్థం కాదా ?

సభాపతి శ్రీ జి. ఎస్. ధిలాన్ జోక్యం చేసి కూని, ఈ ప్రశ్నను మరోరూపంలో అడగవచ్చుననీ, ఈ అమాయకపు ప్రశ్న ద్వారా తమ వాదనను ప్రచారం చేయవద్దనీ చెప్పారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కల్యాణసుందరం అధిక్షేపణను తెస్తూ, మంత్రి అసంబద్ధం అనే పదాన్ని ప్రయోగించడం తగదన్నారు.

సభాపతి జవాబిస్తూ, అసంబద్ధం అనే పదం అభ్యంతరకరమైనది కాక పోయినప్పటికీ, ప్రస్తుతం సందర్భంలో మంత్రికంటే పెద్దమనిషి యీ పదాన్ని ఉపయోగించకుండా ఉండవలసిందన్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, నిందారోపణ పదాన్ని కూడా మంత్రి ఉపయోగించకుండా ఉండవలసిందన్నారు.

డాక్టర్ రావు జవాబిస్తూ, అసంబద్ధం పదాన్ని ఏలాంటి తప్పు అర్థంతోను తాము వాడలేదనీ, ఇది సభ్యునికి బాధ కలిగిస్తే ఆ పదాన్నితాము ఉపసంహరించుకో గలమన్నారు.

డాక్టర్ రావు ఇంకా ఇలా అన్నారు : — తెలంగాణా విద్యుత్ లేదిలేదు. ఆంధ్రలో ఉత్పత్తి అయిన విద్యుత్తును రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వినియోగించారు. వెనుకబడిన ప్రాంతాలకు, విద్యుత్ సరఫరాను అధికం చేయడానికి అనేక చర్యలను తీసికొనడం జరిగింది. వెనుకబడిన ప్రాంతంగా తెలంగాణా పరిగణించబడుతున్నందున, తెలంగాణాకు కూడా ఆ ప్రాంతంపాటా లభిస్తుంది

వెనుకబడిన ప్రాంతంగా తెలంగాణాను వర్గీకరించిన దృష్ట్యా ఆ ప్రాంతానికి రు. 3 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రశ్న అడగడానికి లేచబోగా సభాపతి మాట్లాడుతూ, మీకు శ్రీ గిరితో వాదనకు దిగరాదే ఆశిస్తున్నాను అన్నారు.

తెలంగాణాలో ఉన్న కొత్తగూడెం ధర్మల్ కేంద్రం విస్తరణకు ప్రతిపాదన ఏదయినా ఉన్నదా అని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రశ్నించారు.

డాక్టర్ రావు జవాబిస్తూ, కొత్తగూడెం కేంద్రం విస్తరణకు రాబోయే ప్రణాళికలో పిలుపులివడం జరుగుతుందని చెప్పారు.


అగర్తలా ఆస్పత్రిలో తూటాగాయాలు [illegible] బాంగ్లాదేశ్ విస్థాపితులు.

తృతీయ వేతనసంఘం నివేదిక : 72లో సమర్పణ

రాజ్యసభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8 : తృతీయ వేతన నిర్ణయక సంఘం తన సిఫార్సులను 1972 వ సంవత్సరంలో సమర్పిస్తుందని నేడు రాజ్యసభలో ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ వెల్లడించారు. 1972 ప్రారంభంలో ఈ నివేదిక అందగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

ఈ సంవత్సరంలోగా తమ నివేదికను పూర్తి చేయడం సాధ్యంకాదని వేతన సంఘం ప్రకటించినందువల్ల ఈ సంఘం నివేదిక ఎప్పటికి అందగలదని ప్రభుత్వం బాధపడుతున్నదని శ్రీ అర్జున్ ఆరోరా అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిచ్చారు.

శ్రీ చిత్తబసు, శ్రీ బాలచంద్రమేనన్ ప్రభృతులు మాట్లాడుతూ, జీవన వ్యయ సూచి 225 పాయింట్లకు పెరుగుతున్నప్పుడు దృష్ట్యా కరువుభత్యాన్ని ప్రభుత్వం సవరించాలని కోరారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. ఆర్. గోఖలే జవాబిస్తూ, ఈ సూచి 228 పాయింట్లకు పెరిగినప్పుడు మాత్రమే మరి కొంత తాత్కాలిక సహాయం ఇచ్చే విషయం పరిశీలనలోనికి రాగలదని వేతన సంఘమే చెప్తోందన్నారు. ఈ జీవన వ్యయ సూచి 228 కి చేరినప్పుడు ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదన్నారు.

తాత్కాలిక సహాయంగా యిచ్చే మొత్తాన్ని గురించి ఉద్యోగులు అంగీకరించినందున, ఉద్యోగుల సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందా అని శ్రీ చిట్టబాబు అడిగారు. మంత్రి జవాబిస్తూ ప్రభుత్వం సంఘాన్ని ఏర్పాటు చేసిందనీ, తాత్కాలిక సహాయాన్ని గురించి ఆ సంఘం చేసిన సిఫార్సులను పూర్తిగా ఆమోదించియనీ, ఇరాలు నివేదికను ప్రభుత్వం చూస్తున్నదనీ అన్నారు. తాత్కాలికసహాయంపై సూచన పరిశీలన గురించి కూడా వేతన సంఘం తన అభిప్రాయాన్ని తెలియజేసిందన్నారు.

శ్రీ జి. మురహరి ప్రశ్నకు శ్రీ గోఖలే సమాధానమిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ సంస్థలలో వేతన నిర్ణయక సంఘం చర్చలు జరుపుతున్నదనీ, తాత్కాలిక సహాయం సిఫార్సును సవరించే విషయంపై సంఘమే నిర్ణయం తీసుకోవాలనీ చెప్పారు.

—:o:—

అన్నామలై నగర్, జూన్ 8 : జూలై 23వ జరిగే అన్నామలై విశ్వవిద్యాలయం 40వ వార్షికోత్సవ సభలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రసంగిస్తారు.

సిబ్బంది కోర్కెలపై ప్రభుత్వ నిర్ణయం త్వరగా ప్రకటించాలి

రామకృష్ణారావు, వెలుగొండయ్య విజ్ఞప్తి : సమ్మె విరమణకు కారణాలు నాయకులచే వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8 : 56 రోజులుగా సాగిన సమ్మె ముగిసిపోయింది. ఉద్యోగులు ఏ మాత్రం ప్రయోజనం పొందలేక పోయినందుకు తీవ్రంగా ఆశాభంగం చెందినప్పటికీ, సగౌరవంగా తమ విధులకు హాజరవుతారు అని ఉద్యోగుల సంయుక్త మండలి సమావేశకర్త శ్రీ వి. బి. రామకృష్ణారావు ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వెలుగొండయ్య ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వారింకా యిలా పేర్కొన్నారు. తాత్కాలిక సహాయం, ఇంటి అద్దె భత్యం, పరిపాలనా సంగతాల తొలగింపు, పెన్షన్లు, డ్రైవరులు మొదలైన వర్గాలకు ప్రత్యేక వేతనం మంజూరు, మొదలైన వాటి పై ఈ సమ్మెలో అంగీకారం కుదిరింది గనుకనాటిపై ఎలాంటి ఆలస్యం లేకుండా ముఖ్యమంత్రి తమ నిర్ణయాలు ప్రకటించాలని సంయుక్త మండలి విజ్ఞప్తి చేస్తున్నది. వేతనాలస్కేళ్ల పద్ధతి పరిష్కారం పర్యాల ఉద్యోగులకు వేతనాల స్కేళ్ల ఏర్పాటు, స్థానిక సంస్థల లో సవరించిన తరగతి సిబ్బందికి నాలుగవ తరగతి హోదా మంజూరు, పనిబట్టి జీతంపొందే వారికి అవాంతరం వచ్చిన్నుడు ఉపయోగించుకోబడే వారికి ప్రభుత్వోద్యోగ స్థాయి మంజూరు తదితర సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణం శ్రద్ధ చూపాలి.

సమ్మెలో పాల్గొన్నందుకు ఉద్యోగాల నుంచి తొలగించబడిన తాత్కాలిక ఉద్యోగుల నందరినీ తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని ఆ ప్రకటనలో పేర్కొన్నది. ఉద్యోగాలకు ముప్పయి రోజుల జీతం అడ్వాన్సుగా యివ్వడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. దవుర్జన్యానికి సంబంధించిన మినహా అన్ని ప్రాసిక్యూషన్ కేసులు, క్రమశిక్షణ చర్యలు ఉపసంహరించబడతాయి. ఆరు రూపాయల నుంచి 11 రూపాయల వరకు తాత్కాలిక సహాయంగా యిస్తున్న ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించడం సాధ్యం కాదు గనుక, ఆర్థిక సంబంధమైన కోరికలను ప్రభుత్వ నిర్ణయానికి వదలివేయడం జరిగింది.

ఉద్యోగ సంఘాల సమిష్టి సంఘటి ప్రతి ప్రతినిధులు కార్యాచరణ మండలి ప్రతినిధులు ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా సమావేశానికి హాజరయ్యారు.

కార్మిక సంఘాలు పోరాటం సాగించినప్పుడు, ఎల్లవేళలా తక్షణ ఫలితాలు సాధ్యం కాక పోవచ్చు. ఎన్నో విషయాలు యజమాని చైతన్యం, ఆలోచన పరిస్థితుల పై ఆధారపడి వుంటాయి. ప్రస్తుత సందర్భంలో ప్రభుత్వం, సరిపోనా యంత్రాంగం, నాగరిక జీవితానికి అత్యవసరమైన సౌకర్యం సర్వీసులు పూర్తిగా నిష్క్రియమైనా పట్టించుకోని చైతన్య ప్రదర్శించింది. సమ్మెలనేవి ఉద్యోగుల బాధలను ప్రతిరూపాలు. అని ప్రభుత్వం పై నైతికంగా అనుకూలమైన ఒత్తిడి తీసుకు రాగలవని భావించడం జరుగుతుంది. సమ్మెలను శక్తిని పెంచేపే దోరణి రాష్ట్రంలో పెరుగుతూండడం విచారకరం.

ఉద్యోగులు 56 రోజుల వేతనాన్ని కోల్పోయారన్న విషయం సమిష్టి మండలికి బాధ కలిగిస్తున్నది. అయితే మామూలు పరిస్థితి ఏర్పడిన తర్వాత ఈ నష్టాన్ని భర్తీ చేసుకోగలమని ఆశిస్తున్నాము.

ప్రభుత్వం కనీసం యిప్పటినుంచయినా సమ్మెలు అవసరమయ్యే విధంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాము. సమ్మె చేయడం ఉద్యోగులకు ఎప్పుడూ సంతోషదాయకం కాదు. నరైన వాతావరణం సృష్టించడం ప్రభుత్వ బాధ్యత. అంతలో విఫలమైతే ప్రభుత్వం తనను తానే నిందించుకోవలసి వుంటుంది.

ఉద్యోగుల త్యాగాలు నిష్ఫలం కావని సమిష్టి మండలి విశ్వసిస్తున్నది. రాష్ట్రంలో తొలిసారిగా యిద్దరుఉద్యోగులు ప్రాణాలర్పించడం జరిగింది. వారి స్మృతి మరువరానిది.

నాలుగున్నర లక్షలమంది ఉద్యోగుల ధర్మాగ్రహ పరిరక్షించబడడం సమిష్టిమండలికి సంతోషం కలిగిస్తున్నది. ఇదే చెప్పుకోదగిన భవిష్యత్తు పట్ల ఆశను కలిగించే విజయం అని ఆ ప్రకటన పేర్కొన్నది.

న్యూఢిల్లీ, జూన్ 8: 1968—70 మధ్య రు. 8.38 కోట్లు విలువ చేసే దొంగతనాలు స్వాధీనం చేసుకోబడినట్లు, రెవిన్యూ వ్యయాల శాఖ మంత్రి శ్రీ కె. ఎల్. గౌడ్ నేడు రాజ్యసభలో శ్రీ రామనాథ్‌కు తెలియజేశారు.

తూర్పుబెంగాల్ శరణార్థులకు బ్రిటన్‌చే అధిక సహాయం

విదేశాంగమంత్రి డగ్లస్‌హ్యూమ్ ప్రకటన

లండన్, జూన్ 8 : పశ్చిమ బెంగాల్‌లో వున్న తూర్పు బెంగాల్ కాందిశీకులలో కలరా వ్యాధికి గురి అయిన వారికి ఆర్థిక సహాయం అందజేయడానికి బ్రిటన్ సిద్ధంగా వున్నదని విదేశాంగ మంత్రి అలెక్‌డగ్లస్‌హ్యూమ్ తెలియజేశారు.

బ్రిటన్ అందజేసిన సహాయం వాలదని, ఇంకా సహాయం అందజేయడానికి బ్రిటన్ సిద్ధంగా వున్నదని హ్యూమ్ విన్నా త్రాత్రి టి. వి. పి. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చెప్పారు.

బ్రిటన్ ప్రభుత్వం ఇంతకంటే త్వరగా సర్వ తీసుకొని వుండవలసినన్ని సూచనలు అయన తిరస్కరించారు. బ్రిటన్‌లో విజ్ఞప్తి అందగానే 10 లక్షల పౌండ్ల మొత్తం 750000 పౌండ్ల విలువగల జీవరక్షణ సమితికి పంపడం జరిగిందని, కలరా మందులు ఉచితంగా పంపడం జరుగుతుందని, ఔషధ్యాన్ని పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

శరణార్థులపై సహాయక దళం ఏర్పాటు చేయాలని సూచిస్తూ గత ఫిబ్రవరిలో తాను జనరల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శికి ఒకలేఖ వ్రాశానని, ప్రపంచ సంస్థ ఈ విషయంపై సర్వ తీసుకోవాలనని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఈ సమస్య చాలా తీవ్రమైనది కనుక, జనరల్ అసెంబ్లీ మాత్రమే దీనిని తగు చర్య తీసుకోగలదని సర్ అలెక్ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌తో వాణిజ్యం పరిష్కరం సాధించేందుకు పాకిస్తాన్‌కు బ్రిటన్ సహాయం ఆసియేతర దేశాల రాజకీయ వాదులుకు చేసిన సూచనను గురించి ఆయన ప్రస్తావిస్తూ, సహాయం అపేక్షించే ప్రశ్న లేదని, పాకిస్తాన్ స్వతంత్రదేశమని, పరిష్కారాన్ని కుదుర్చుకోవలసిన దానిపై ఒత్తిడి తేజాలమని అన్నారు. సహాయం అపేక్షిస్తుంటే తాము సూచించనని, దానివల్ల దారిద్ర్యం నిరంతర పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

భవిష్యత్ ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని గురించి నిర్ణయించే ముందు ప్రక్రియమైన రాజకీయ వ్యవస్థకై బ్రిటన్ ఒత్తిడి చేయగలదని ఆయన చెప్పారు.

శరణార్థులున్న ప్రాంతాలకు సహాయులను తరలించేందుకు పెద్ద ఎత్తున ఎవాన్ సర్వీసులను నడపాలని బ్రిటన్ తలపెట్టినట్లు ఆయన వెల్లడించారు.

—:o:—

బంగ్లాదేశ్ శరణార్థుల పునరావాసానికి తమిళనాడు విముఖత

మద్రాసు, జూన్ 8 : రాష్ట్రంలో బంగ్లాదేశ్ శరణార్థులకు పునరావాసం కల్పించడానికి తమిళనాడు ప్రభుత్వం తన అశక్తతను వ్యక్తపరచింది.

ఈ విషయంలో గత నెలలో కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని హరిజన సంక్షేమ మంత్రిణి శ్రీమతి సత్యవాణిముత్తు చెప్పారు.

బర్మా, శ్రీలంక నుండి వచ్చే కాందిశీకులకు పునరావాసం కల్పించడం జరుగుతున్నదని సమాధానం చెప్పడం జరిగిందన్నారు. ఇంకా యితర ప్రాంతాల నుండి వచ్చే శరణార్థులను పునరావాసం కల్పించడం కష్టసాధ్యం కాగలదని ప్రభుత్వం చెప్పినదన్నారు.

బాంగ్లాదేశ్ నిర్వాసితులకు విదేశీ బాషధాలు

విమానాలలో పెద్దఎత్తున కలకత్తాకు రాక

కలకత్తా, జూన్ 8 : బంగ్లాదేశ్ నిర్వాసితులు సహాయార్థం కలరా టీకాల మందు, గీరంటులు, మందులు, బలపరిచే 236 పెట్టెలు ఈ సంవత్సరం ఇప్పటివరకు విమానం విన్న ఇక్కడకు తీసుకువచ్చారు.

ఇందులో పలుపాడి ఆస్ట్రేలియా నుంచి రాగా, మిగతావి అమెరికా నుంచి వచ్చినవి తెలుస్తున్నాయి.

నిర్వాసితులు సహాయార్థం మందులు తీసుకువచ్చే బ్రిటిష్ లాయిడ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానాలు మొదటిది నేడు ఇక్కడకు వస్తున్నది. మిగతావి తర్వాత వస్తాయి.

"అస్ట్రేలియా" మంత్రి పరిసే ఆరు టన్నుల మందులు కూడా నేడు వస్తున్నట్లు బ్రిటిష్ సమాచార కేంద్రం ప్రతినిధి ఒకరు తెలిపారు.

బర్మాలోని శీతల సంస్థలు నిన్న ప్రత్యేకంగా ఎర్పాటు తీసుకున్న 707 జంబోజెట్ విమానంలో 32 టన్నుల ఆహారపు అవసరాలు కీటకనాశనులు నేడు దండం ఇక్కడకు తరలించినట్లు వార్తలు.

ఈజిప్టుచే కలరా మందు సహాయం

కైరో, జూన్ 8 : ఈజిప్టుమంచి కలరా, మశూచి నిరోధక మందు భారతకు ఉచితంగా పంపబడుతున్నది.

ఈ మందులో 10 లక్షల మందికి టీకాలు వేయవచ్చును, భారత ప్రభుత్వం విజ్ఞప్తిపై ఈజిప్టు ఈ సహాయం చేసింది. ఈ మందు విమానంలో రవాణా చేయబడుతుంది.

రేపే ఉదయం ఆటతో విడుదల!





ఆంధ్రా యూనివర్శిటి

ప్రకటన

వాల్తేరులోగల ఈ క్రింద పేర్కొన్న మూడు యూనివర్శిటీ కళాశాలలు మరియు గుంటూరులోగల యూనివర్శిటి పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రము 1971—72 విద్యా సంవత్సరమునకు 1 జులై 1971 తేదీన పునః ప్రారంభము కాగలవు. ఈ క్రింద నివరించిన వివిధ కోర్సులలో విద్యాభ్యాసము కొరకు ప్రవేశము నిమిత్తము— అర్హత్వ పైన్సు, కాలేజీలు మరియు ఆ కోర్సులకు 1 జులై 1971 తేదీలోగాను, ఇంజనీరింగ్, బి. ఫార్మ కోర్సులకు 10 జులై 1971 తేదీలోగాను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌వారికి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు దాఖలు చేయవలెను. ముందించిన నిర్ణీత దరఖాస్తు ఫారములను ఆయాకళాశాలల ప్రిన్సిపాల్‌నుండి వ్రాతపూర్వకమయిన అభ్యర్థన ద్వారా పొందవచ్చును. పదరు అభ్యర్థనలతో (1) ఒక రూపాయి విలువగల క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును వాల్తేరులోని కళాశాలకు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ పేరును ఆంధ్రా యూనివర్శిటీ పోస్ట్ ఆఫీసు, వాల్తేరుమీదను, గుంటూరు వి. యు. పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రమునకు, గుంటూరు పోస్టు ఆఫీసులోను చెల్లింపబడునట్లు డ్రా చేసి జతపరచవలెను. ఫీ 1—6—1971 తేదీకి తరువాత జారీ చేసి ఉండవలెను. మరియు (2) వాల్తేరులోని మూడు కళాశాలకు 0—80 పైసలు గుంటూరు వి. పి. యు. పి. కేంద్రమునకు 0—20 పైసల చొప్పున పోస్టల్‌స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల (10 అం X 4 అం.) పైజీ కవరును జతపర్చవలెను. పేర్కొను కోర్సులకు పేర్కొను కవర్లు, పోస్టల్ ఆర్డర్లను, అభ్యర్థనలను పంపవలెను. అభ్యర్థనలలో ఏ కోర్సుకు దరఖాస్తు కావలసినది స్పష్టంగా పేర్కొనవలెను. పై పేర్కొన్న రెండింటిని జతపరచని అభ్యర్థనల విషయమై యేట్టి పరిశీలన జరుగదు. ఈ ప్రకటన నెలవడక పూర్వమే దరఖాస్తులకై అందిన అభ్యర్థనలుకూడా పరిశీలింపబడవు. ఈ ప్రకటనను అనుసరించి మాత్రమే అభ్యర్థులు దరఖాస్తులకు తమ అభ్యర్థనలను పంపవలెను. పేర్కొను కోర్సులకు పేర్కొనగా ముందించిన దరఖాస్తు ఫారములను పంపుటకా మరియు విడి విడిగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ నక్కరలేదు. దరఖాస్తు ఫారములను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కార్యాలయములలో అరీదు రోజులు చెల్లించి అన్ని పని రోజులలోనూ ఉదయం 11 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు పొందవచ్చును.

ఆంధ్రా యూనివర్శిటి కళాశాలలు.

ఆర్ట్స్, కామర్సు, లా - వాల్తేరు.

(1) ఆర్ట్స్:— ఎం.ఏ. డిగ్రీ ఈ క్రింది సబ్జక్టులలో (2 సం.లు)

సబ్జక్టు	అర్హత
1. హిస్టరీ ...	బి. ఏ. హిస్టరీతో లేక బి. ఎల్. లేక బి. జి. ఎల్
2. ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ అండ్ ఆర్కియాలజీ. ...	బి. ఏ. హిస్టరీ లేక బి. జి. ఎల్. లేక బి. ఎల్. లేక బి. ఎస్.సి (కెమిస్ట్రీ లేక జియాలజీ)
3. మాథమాటిక్స్ ...	బి. ఏ. లేక బి. ఎస్.సి. మాథమాటిక్స్‌తో
4. ఫిలాసఫీ ...	బి. ఏ. లేక బి. ఎస్.సి లేక బి. జి. ఎల్. లేక బి. ఎల్.
5. ఇంగ్లీషుభాష, సాహిత్యము ...	బి. ఏ. లేక బి. ఎస్.సి లేక బి. కామ్.
6. హిందీభాష, సాహిత్యము ...	బి. ఏ. హిందీతో లేక బి. ఏ. లేక బి. ఎస్. సి. మరియు హిందీలో డిప్లొమాతో లేక ఎం. ఏ. లేక బి. ఏ. తెలుగు లేక సంస్కృతము లేదా ఏదేని ఆధునిక భాషతో, హిందీలో నిర్ణీత అర్హత కలిగి ఉండవలెను.
7. సంస్కృతభాష, సాహిత్యం ...	బి. ఏ. లేక బి. ఎస్.సి. సంస్కృతముతో.
8 తెలుగుభాష, సాహిత్యము ...	బి. ఏ. లేక బి. ఎస్.సి— తెలుగుతో
9. అంత్రోపాలజీ ...	బి. ఏ. లేక బి. ఎస్.సి లేక బి. జి. ఎల్. లేక బి. ఎల్.

గమనిక:— ఫిజికల్ అంత్రోపాలజీలో స్పెషలైజేషన్‌కు బి. ఎస్.సి. జాలజీ లేక జువాలజీ చదివి ఉండవలెను.

10. ఎకనమిక్స్ ...	బి. ఏ. ఎకనమిక్స్‌తో లేక బి. కామ్. లేక బి. ఎస్.సి.(అగ్రి) లేక బి.ఎల్. లేక బి.జి.ఎల్
11. ఎకనమిక్స్ ...	బి. ఏ. ఎకనమిక్స్ లేక బి. ఎల్. లేక బి.జి.ఎల్

గమనిక:—మాథమాటికల్ ఎకనమిక్స్‌కు బి. ఏ. ఎకనామిక్స్ మరియు మాథమాటిక్స్ ఉండవలెను.

12. పాలిటిక్స్ ...	బి. ఏ. పాలిటిక్స్‌తో లేక పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌తో లేక బి. ఎల్. లేక బి. జి. ఎల్
13. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ...	—దీటో—
14. సైకాలజీ ...	బి. ఏ. లేక బి. ఎస్.సి (సైకాలజీ మెయిన్ సబ్జక్టుగా ఉంచే కుంచిది)
15. సోషల్‌వర్క్ ...	బి. ఏ. లేక బి. ఎస్.సి, బి. కామ్ లేక ఎం. ఏ. లేక ఎం. కామ్. లేక ఎం. ఎస్ సి. లేక ఎం. బి. ఏ.
16. సోషియాలజీ ...	బి. ఏ. సోషల్ సైన్సెస్ లేక హ్యూమన్ రైట్స్ లేక బి. ఎస్ సి (హ్యూమన్ సైన్సు) సోషియాలజీతో లేక ఎం. ఎస్.సి. వర్కింగ్) లేక బి. కామ్ లేక బి. ఎల్.

గమనిక:—బి.ఏ.హిస్టరీలో బి.ఏ.విత్ ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ మరియు ఆర్కియాలజీ

ఎం. ఏ. ఇన్ పాలిటిక్స్, ఎం. బి. ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బి.ఏ. బి. ఇన్ సోషియాలజీ, ఎం. ఏ. ఇన్ సోషల్‌వర్క్— ఇవి వేర్వేరు డిగ్రీ కోర్సులు.

బాచిలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ (బి.ఎల్ ఎస్.) (ఫుల్ టైం కోర్సు) 1వ సంవత్సరం	ఒక డిగ్రీ.

కింది వాటిలో డిప్లొమా కోర్సులు

1. పి. జి. డిప్లొమా ఇన్ లాంగ్వేజెస్ అండ్ లిటరేచర్ (ఒక సంవత్సరము) (ఫుల్ టైం కోర్సు)	బి. ఏ. లేక బి. ఎస్ సి. లేక బి. కామ్. లేక బి. ఎల్.
2. డిప్లొమా ఇన్ హిందీ పార్ట్ టైమ్ (ఈవెనింగ్ కోర్సు) 1 సంవత్సరము.	మెట్రిక్యులేషన్ హిందీ ద్వితీయభాషగా బి.కామ్ లేక బి.కామ్ (ఆనర్స్) భాషా ప్రవీణ లేక ప్రాథమిక అనే హిందీ సాహిత్య సమ్మేళన్ ఆఫ్ అలహాబాద్ లేక రాష్ట్ర భాష (డి.టి.హెచ్.ఎ.) మద్రాసు.
3. పి. జి. డిప్లొమా ఇన్ సంస్కృతము. (పార్ట్ టైమ్ ఈవెనింగ్ కోర్సు) 1 సంవత్సరము	ఒక డిగ్రీ.
4. సీనియర్ ఎ. జి. డిప్లొమా ఇన్ సంస్కృతము, (పార్ట్ టైమ్ ఈవెనింగ్‌కోర్సు) 1 సంవత్సరము.	(1) ఒక డిగ్రీ (2) పి. జి. డిప్లొమా ఇన్ సంస్కృతం లేక సమానమైన అర్హత.
5. లాబొరేటరీ టెక్నిషియన్ డిప్లొమా ఇన్ కెమిస్ట్రీ (పార్ట్ టైమ్ ఈవెనింగ్ కోర్సు) 1 సంవత్సరము	మెట్రిక్యులేషన్ పరీక్ష (ఎస్ ఎస్ ఎల్ సి) ఈ యూనివర్శిటి నుండి ఉత్తీర్ణులై యుండవలెను. లేక దీనికి సమానమనగా గుర్తింపబడిన మరియొక పరీక్ష.
6. సీనియర్ డిప్లొమా ఇన్ కన్యూక్ లాంగ్వేజ్ (పార్ట్ టైమ్, ఈవెనింగ్ కోర్సు) 1 సంవత్సరము.	కన్యూక్ లాంగ్వేజిలో జూనియర్ డిప్లొమా కోర్సులో ఉత్తీర్ణత.
7. డిప్లొమా ఇన్ ఫ్లోరికల్చర్ (పార్ట్ టైమ్ ఈవెనింగ్ కోర్సు) 2 సంవత్సరములు	1. ఒక డిగ్రీ 2. ఇంటర్మీడియట్ లెవెల్ వరకచదివి ఉండవలెను.
8. డిప్లొమా ఇన్ ఫ్లోరికల్చర్ (పార్ట్ టైమ్ ఈవెనింగ్ కోర్సు) 2 సంవత్సరములు	1. డిగ్రీ కోర్సులో 1 సంవత్సరము చదివి ఉండుట. 2. ఇంటర్మీడియట్ లెవెల్‌లో సంతృప్తి పరచవలెను.
9. డిప్లొమా ఇన్ అక్టింగ్ (పార్ట్ టైమ్ ఈవెనింగ్ కోర్సు) 2 సంవత్సరములు	1. ప్రీ యూనివర్శిటీ లేక హయ్యర్ సెకెండరీ పరీక్ష. 2. ఆడిటోరియం లేక పబ్లిక్ పరదర్శనలయందు.

2. కామర్స్

1. ఎం. కామ్ (2 సంవత్సరములు)	బి. కామ్.
2. ఎం. బి. ఏ. (2 సంవత్సరములు)	బి. ఏ. లేక బి. ఎస్.సి లేక బి. కామ్ లేక బి. ఎల్. లేక బి. ఎల్ లేక బి. ఇ. (II క్లాస్.

గమనిక:—కామర్సు, ఎకనామిక్స్ గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత చూపబడును.

3. లా

1. బి. ఎల్. (3 సంవత్సరములు)	ఒక డిగ్రీ
2. బి. జి. ఎల్. (పార్ట్ టైమ్ ఈవెనింగ్ కోర్సు 2 సంవత్సరములు)	ఒక డిగ్రీ.

గమనిక—ఉద్యోగులకు మాత్రమే ప్రవేశము తమ ఎంప్లాయర్‌నుండి అనుమతి పొందవలెను

3. ఎం. ఎల్. (2 సంవత్సరములు)	బి. ఎల్.

2. ఆంధ్రాయూనివర్శిటి కళాశాలలు - వైస్సు చెన్నాలజి వాల్తేరు.

లభించు కోర్సులు

(1) ఎం.ఎస్‌సి. డిగ్రీ కోర్సులు (రెండు సంవత్సరములు)

1. అప్లయిడ్ మాథమాటిక్స్
2. ఫిజిక్స్
3. కెమిస్ట్రీ
4. బాటనీ
5. జువాలజీ
6. జియాలజీ
7. న్యూ క్లియర్ ఫిజిక్స్
8. బయో— కెమిస్ట్రీ
9. స్టాటిస్టిక్స్ ..... మూడు విద్యా సంవత్సరములు.

అర్హత:—బి. ఎస్ సి. డిగ్రీ మొదటి లేక రెండవ తరగతిలో. మూడవ తరగతి బి.ఎస్‌సి. డిగ్రి కలిగి ఉండి సెడ్యూలు కులములు, సెడ్యూలుతెగలకు చెందిన అభ్యర్థులుకూడా దరఖాస్తు చేయవచ్చును.

(2) ఎం.ఎస్‌సి. (టెక్) డిగ్రీకోర్సులు — (3 విద్యా సంవత్సరము)

1. అప్లయిడ్ ఫిజిక్స్
2. జియోఫిజిక్స్
3. మెటీరియాలజి అండ్ ఎనోగ్రఫీ
4. అప్లయిడ్ జియాలజి.

అర్హత:—బి. ఎస్‌సి. డిగ్రీ మొదటి లేక రెండవ తరగతిలో. మూడవ తరగతి బి. ఎస్‌సి. డిగ్రీ కలిగియున్న సెడ్యూలు కులములు, సెడ్యూలు తెగల అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును.

(3) (i) బి. ఫార్మ (4 విద్యాసంవత్సరములు)

అర్హత: ప్రీ యూనివర్శిటీ లేక హయ్యర్ సెకెండరీపరీక్షను ఉత్తీర్ణులై ఉండవలెను. లేక పిటికి సమానముగా గుర్తించిన మరియొక పరీక్షను I లేక II వ తరగతిలో మాథమాటిక్స్ (కంపోజిట్ మాథమాటిక్స్) మరియు ఫిజికల్ సైన్సెస్ ఆప్షనల్ సబ్జక్టులుగా ఉత్తీర్ణులై ఉండవలెను.

లేక

పదరు పరీక్షలో ఉత్తీర్ణులై ఫిజికల్ సైన్సెస్‌లో డిస్టింక్షన్ పొందియుండవలెను. పి. యు. సి. అభ్యర్థులకు మరియు ఇతర అర్హతలు గల అభ్యర్థులకు ఏ దామాషాలో సీట్లు కేటాయించునది తరువాత నిర్ణయించెదరు.

రిజర్వేషన్:— బి. ఫార్మ్ కోర్సులో రెండు సీట్లు పారిశ్రామిక సంస్థలు స్పాన్సర్ చేసి సిఫార్సు చేసిన అభ్యర్థులకుగాను కేటాయించబడును. పదరు దరఖాస్తు దారులలో యోగ్యత క్రమములో వారిని ఎన్నిక చేయుదురు.

(4) (ii) ఎం. ఫార్మ డిగ్రీకోర్సు (రెండు సంవత్సరము)

అర్హత:—బి. ఫార్మ కోర్సును మొదటి లేక రెండవ తరగతిలో ఉత్తీర్ణులై ఉండవలెను. మూడవ తరగతి బి. ఫార్మ గ్రాడ్యుయేట్‌లు సెడ్యూలు కులములు లేక సెడ్యూలు తెగలకు చెందియున్నట్లయితే దరఖాస్తు చేయుటకు అర్హులు.

4. పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాయిన్ అప్లయిడ్ స్టాటిస్టిక్స్

(పార్ట్—టైమ్ ఈవెనింగ్ కోర్సు) 1 సంవత్సరము.

అర్హత:—1.డిగ్రీ పరీక్షను మాథమాటిక్స్ లేక మాథమాటిక్స్ మరియు ఎకనామిక్స్‌లో ఉత్తీర్ణులై ఉండవలెను. లేక ఎం. ఏ. లేక ఎం. ఎస్. సి. లేక ఎం. కామ్ లేక మెడిసిన్, ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఫార్మసీ, అగ్రికల్చర్‌లో ఏదేని మాస్టర్స్ డిగ్రీ పరీక్ష ఉత్తీర్ణులై ఉండవలెను. లేక

2. ఎం. ఎస్‌సి. స్టాటిస్టిక్స్ కోర్సులోమూడు సంవత్సరములలోపూ ప్రవేశమునకు గాను నిర్ణయించిన అర్హతలు కలిగి ఉండవలెను. లేక

3. వీటికి సమానముగా అకాడమిక్ కమ్యునిటీచే గుర్తింపబడిన లేక పైచెప్పు అర్హతలను ఏ యూనివర్శిటీనుండిగాని పొందియుండవలయును.

ఈ కోర్సులో ప్రవేశమునకుగాను రిపోర్టు చేస్తున్న లేక ఉద్యోగస్తులయిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు తమ తమ శాఖాధికార్ల ద్వారా పంపించవలెను.

5. పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాకోర్సు యిన్ రేడియో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఒక విద్యా సంవత్సరం)

అర్హత:—ఈ యూనివర్శిటికి చెందిన బి.ఎస్‌సి డిగ్రీని ఫిజిక్స్ లేక మ్యాథమాటిక్స్‌లో మొదటి లేక రెండవ తరగతిలో ఉత్తీర్ణులైనవారు లేక ఏ ఇతర యూనివర్శిటీనుండిగాని అకడమిక్ కమ్యునిటీచే దీనికి సమానముగా గుర్తింపబడిన పరీక్షను ఉత్తీర్ణులై ఉండవలెను. కాని వారు వ్రాతపరీక్ష, ప్రాక్టికల్ పరీక్షలలో సగటున 50%మార్కులను తక్కువ లేకుండా పొందియుండవలెను.

3. ఆంధ్రా యూనివర్శిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, రేసపుపాలెం పోస్టు, వాల్తేరు.

లభించు కోర్సులు

1. 5 సంవత్సరముల ఇంటెగ్రేటెడ్ బి. ఇ. కోర్సు సివిల్ ఇంజనీరింగ్‌లో
2. 5 సంవత్సరములు ఇంటెగ్రేటెడ్ బి. ఇ. కోర్సు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అండ్ ఎలెక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్.
3. 5 సంవత్సరముల ఇంటెగ్రేటెడ్ బి. ఇ. కోర్సు మెకానికల్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ మెరైన్ ఇంజనీరింగ్
4. ఎం.ఇ. కోర్సు ఇన్ సివిల్, ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ (2 సంవత్సరములు)
5. 5 సంవత్సరములు ఇంటెగ్రేటెడ్ బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ కోర్సు.
6. ఎం. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ కోర్సు (రెండు సంవత్సరములు)
7. ఎం. ఎస్.సి మెరైన్ ప్రొపెల్ ఇంజనీరింగ్ (1 సంవత్సరము)

సీట్ల రిజర్వేషను

బి. ఇ. మరియు బి. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) కోర్సులలో జి. ఇ. లో గల నిబంధనల మేరకు సెడ్యూలు కులములు, సెడ్యూలు తెగల అభ్యర్థులకు సీట్లకు సాధారణ రిజర్వేషన్ ఉండగలదు.

బి. ఇ. కోర్సులో చేరుటకు అర్హతలు:—ప్రీ యూనివర్శిటి /హయ్యర్ సెకండరీ పరీక్షను లేక దీనికి సమానముగా గుర్తించిన పరీక్షను మాథమాటిక్స్, ఫిజికల్ సైన్సెస్ పార్టు iii క్రింద చదివి ఒక దఫాలో ఉత్తీర్ణులై ఉండవలెను.

బి.టెక్. కెమికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరములో ప్రవేశానికు అర్హత:

అర్హతలు:—ప్రీయూనివర్శిటీ లేక హయ్యర్ సెకెండరీ పరీక్షను లేక దీనికి సమానముగా గుర్తించిన మరియొకపరీక్షను i లేక i వ తరగతిలో మాథమాటిక్స్ మరియు ఫిజికల్ సైన్సులు పార్టు iii క్రింద ఆప్షనల్ సబ్జక్టులుగా చదివి, మొదటి దఫాలోనే పరీక్షను ఉత్తీర్ణులై ఫిజికల్ (సైన్సెస్‌లో) డిస్టింక్షన్ పొందియుండవలయును.

బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్‌లో రెండు సీట్లు పారిశ్రామిక సంస్థలు స్పాన్సర్‌చేసి సిఫార్సు చేసిన అభ్యర్థులకు కేటాయించబడును. పదరు అభ్యర్థుల దరఖాస్తులను వానిలో యోగ్యతా క్రమములో సెలక్షన్‌కు పరిశీలించెదరు.

పి. యు. సి. అభ్యర్థులకు మరియు ఇతర సమాన అర్హతలు గల అభ్యర్థులకు సీట్లు కేటాయింపు దామాషా తర్వాత నిర్ణయించెదరు.

4. ఆంధ్రాయూనివర్శిటి పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రము, గుంటూరు.

(1) ఎం.ఏ. డిగ్రీ ఈ క్రింది సబ్జక్టులందు (2 సం.లు)

సబ్జక్టు:— 1. మాథమాటిక్స్
2. హిస్టరీ
3. ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ అండ్ ఆర్కియాలజీ
4. ఎకనామిక్స్
5. ఇంగ్లీషు భాష, సాహిత్యము
6. తెలుగు భాష, సాహిత్యము

(2) ఎం.ఎస్‌సి. (2 సం.లు) ఈ క్రింది సబ్జక్టులలో

ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ.

(3) ఎం.కామ్. (2 సం.లు)

అర్హత:—వాల్తేరు కళాశాలలు పదిటి

రీసెర్చి సౌకర్యములు :— పి. హెచ్. డి. డిగ్రీ కోర్సులు చేపట్టగల రీసెర్చి సౌకర్యములు పై వాటు కళాశాలలోనూ అన్నము రాగలవు. పి. హెచ్. డి. డిగ్రీ కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులు చేయవలసిన జాబు తేది 15 జులై 1971. దరఖాస్తు ఫారములు అభ్యర్థనమీద ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ ఉచితముగా సరఫరా చేయగలరు. యూనివర్శిటీ పోర్టల్‌లో పరిమితముగా మాత్రమే కాపీలున్నవి.

23—9—1970 తేదీగల జి. ఓ. ఎం. ఎస్. నం. 1973 ప్రకారము పదిన నిర్ణయములకు పై కళాశాలలో, సీట్ల రిజర్వేషన్ సుప్రీంకోర్టు తీర్పు జారీ తీర్మానమునకు లోబడి యుండును.

1. ప్రిన్సిపాల్,
ఎ. యు. కాలేజి ఆఫ్ ఆర్ట్స్, కామర్స్, అండ్ లా.
2. ప్రిన్సిపాల్,
ఎ. యు కాలేజి ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజి.
3. ప్రిన్సిపాల్
ఎ. యు. కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్.
4. ప్రిన్సిపాల్,
ఎ.యు. పోస్ట్‌గ్రాడ్యుయేట్ సెంటర్, గుంటూరు

వాల్తేరు,
తేది 1—6—1971.

నిమ్మలా ప్రేడర్సు
దిగుమర్తివారి వీధి, కాకినాడ—1
మా సాహిత్య పోటీ నెం : 1 ముగింపు తేదీని N.G.O. సమ్మెకారణంగా 5-7-71 వరకూ పొడిగించితిమి. కీ సాల్యూషను 12—7—71 తేదీపత్రిక, జ్యోతిష్కిలలో ప్రకటించబడును.

కావలెను

నేసులు బోధించు B.Ed. టీచరు కావలెను (రిటైరు కావిరాదు) వివరములకు:— పి. శ్రీనివాసరాయణ, విశ్వభారతివిద్యానికేతన్, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణా జిల్లా.

ఏజెంట్సు కావలెను

పెరికాటన్‌వంటి షర్టింగులు, శాలువల విక్రయించుటకు ఏజంట్సు కావలెను కాంపిళ్ళు ఉచితముగా పంపబడును.
Angoora Shawls, P. B. No. 80, Ludhiana (Punjab)

కావలెను

గుంటూరులోబాలానందంకేంద్రం(రిజిస్టర్డ్) వారి యాజమాన్యమున గల విద్యాసంస్థలు
1. మాంటిస్సోరి స్కూలు, బ్రాడీపేట. 2. శ్రీ సత్యశాయి మాంటిస్సోరి స్కూలు, అరండల్‌పేట. 3. అయన్సు మాంటిస్సోరి స్కూలు, పట్టాభిపురం. 4. కామాక్షి విద్యామందిర్, చంద్రమౌళి నగర్.
పునః ప్రారంభం : 10—6—1971
సంస్కృతము, భరతనాట్యము చిన్న పిల్లలకు బోధించుటకు టీచర్సు కావలెను.
బి. ఇ. విశ్వేశ్వరరావు, B A. B Ed' కార్యదర్శి. బాలానంద కేంద్రం,గుంటూరు—4

ఏజెంట్సు కావలెను

ఈ క్రింది పూర్ణశ్రీ ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతి, అమ వారి వ్రంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
కోదాడ	నల్గొండ
వార్కాటిపల్లి	,,

మేనేజరు 'ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్‌వర్క్సు శాఖ
కృష్ణా, గోదావరి డెల్టా, డ్రైనేజి స్కీము
టెండరు నోటీసు నెం. 19/70-71 కు
సవరణ నెం. 3

పనిపేరు:— పశ్చిమగోదావరిజిల్లా (ఆం. ప్ర) చింతలపూడితాలూకా, వాగిరెడ్డి గూడెం, తమ్మిలేరు రివర్వాయర్ ప్రాజెక్టుకు స్పిల్‌వే రెగ్యులేటర్ నిర్మాణము—

టెండర్లు స్వీకరించు గడువు తేదీ తిరిగి 30—7—71 వరకు పొడిగించడమైనది. టెండరు షెడ్యూళ్లను దరఖాస్తు 24—7—71 వరకు స్వీకరించెదరు.

టెండరు షెడ్యూళ్లను 15—7—71 నుండి 29—7—71 వరకు నూజివీడు టెండరింగ్ ఇంజినీర్‌వారి కార్యాలయము, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డ్రైనేజి సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్ర ప్రదేశ్ నుండి పొందవచ్చును.

టెండరు నోటీసులోని ఇతర నిబంధనలలో ఎట్టి మార్పులేదు.

(సం.) సుహరుద్దీన్ హుస్సేన్,
నూజివీడు టెండరింగ్ ఇంజినీర్, పి. డబ్ల్యు. డి. స్పెషల్ డ్రైనేజి సర్కిల్, ఏలూరు.

S C I
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
[illegible] స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, [illegible], బాంబే—1.
పైయిల్స్ / మద్రాస్
[illegible] స్టేట్ ఆఫ్ మద్రాస్
పై పేర్కొనబడినవి మరియు సరుకులతో సింగపూర్, పోర్ట్ స్వెటెన్‌హామ్, పినాంగ్ అనుండి నాగపట్నమునకు తేది 11—6—1971 న. 7 గంటలకున్నూ, మద్రాసునకు తేది 12—6—1971 న. 7 గంటలకున్నూ చేరుకొనును.
ప్రయాణీకులు వారుండి వెంటనే దిండబడు యేర్పాట్లు చేయబడును.
మద్రాసు ప్రయాణీకులు నార్త్ స్టీల్‌లో దింపబడెదరు.
పై నౌకలందాకా సరుకులు ఎగుమతిచేయుదు కలిపై సంబంధము తమ షిప్ అఫ్ బిల్లింగ్ లేదా ఆఫీసునందు తాలియర్చు. తెలియని అర్థము పొందగోరడమైనది.
పింపుచూపునందు ఇతర నౌకలకు మార్పుచేయ తగిలిన ప్రీమియంటిల్, అడిషనల్, సెల్ టోర్స్, సీట్లు, బాంబాంగ్, సుంకా, ఆఫీసారకాలు కూడా వరుసలు రదాలా అంగీకరింపబడును.
మేసా: కె.పి.బి. షేక్ మహమ్మద్ బ్రదర్ & కం. ప్రై. లి.
41, తింగిలిపేట్ వీధి, మద్రాసు—1.
[illegible] 3 నైపులు తంతి: "SHIPINDIA"
[illegible]
[illegible]: 292 తంతి: "SHIPINDIA"

దక్షిణ మధ్య రెల్వే

సికింద్రాబాద్ డివిజన్

కంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్

సికిందరాబాద్ డివిజనులో పనులు నిర్వహించుటకు, సామగ్రి సరఫరా చేయుటకు గుర్తింపబడిన కంట్రాక్టర్ల జాబితాలలో తమ పేర్లు నమోదు చేయించుకొన దలచిన కంట్రాక్టర్లనుండి డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్), సికిందరాబాద్ డివిజను వారు దరఖాస్తులను కోరుతున్నారు.

గుర్తింపబడిన జాబితాలు ఈ క్రింద తెలియపరచిన సబ్ డివిజన్లకు వేర్వేరుగా తయారు చేయబడును.

సబ్ డివిజన్	జారీ చేసిన
1. అసిస్టెంట్ ఇంజినీర్ సికిందరాబాద్ (సౌత్) ...	మచులా ఆలి నుండి వికారాబాద్ (మచులా ఆలి చేరి, వికారాబాద్ మినహాయించి), (సికిందరాబాద్ నుండి హైదరాబాద్ మధ్యగల భవనములు మినహాయించి), వికారాబాద్ నుండి వాడి (వికారాబాదు చేరి, వాడి మినహాయించి).
2. అసిస్టెంట్ ఇంజినీర్ మహమ్మద్ దాబాల్ లీడర్ ...	వికారాబాద్ నుండి పుర్లి హైజాబాద్ (వికారాబాద్ మినహాయించి, పుర్లి హైజాబాద్ చేరి).
3. అసిస్టెంట్ ఇంజినీర్(I) కాజీపేట ...	మచులాఆలి నుండి మహబూబాబాద్ (మచులా ఆలి, మహబూబాబాద్‌యిమినహాయించి కాజీపేటచేరి)
4. అసిస్టెంట్ ఇంజినీర్ II కాజీపేట ...	కాజీపేట నుండి బల్లార్షా (కాజీపేట బల్లార్షా మినహాయించి).
5. అసిస్టెంట్ ఇంజినీర్ (ఎం) డోర్నకల్ ...	మహబూబాబాద్ నుండి విజయవాడ (మహబూబాబాద్ చేరి, విజయవాడ మినహాయించి) దోర్నకల్ నుండి భద్రాచలం మరియు కాలేపల్లి నుండి సింగరేణి కాలరీస్.
6. అసిస్టెంట్ ఇంజినీర్ సికిందరాబాద్ (నార్త్) ...	సికిందరాబాద్ నుండి ముడ్‌కెడ్ (సికిందరాబాద్, ముడ్‌కెడ్ మినహాయించి) జంకంపేటనుండి బోధన్.
7. అసిస్టెంట్ ఇంజినీర్ పూర్ణా ...	ముడ్‌కెడ్ నుండి పుర్లి హైజాబాద్ (ముడ్‌కెడ్ చేరి పుర్లి హైజాబాద్ మినహాయించి) ముడ్‌కెడ్, ఆదిలాబాద్ చేరి.
8. అసిస్టెంట్ ఇంజినీర్ పూర్ణా ...	పరభాని నుండి మన్మాడ్ (పరభాని, మన్మాడ్ మినహాయించి).
9. అసిస్టెంట్ ఇంజినీర్ (బిల్డింగ్స్), సికిందరాబాద్ ...	సికిందరాబాద్ నుండి హైదరాబాద్ (లాంసర్ బారక్స్ మరియు లోకల్ హోట్లు)—హైదరాబాద్, హుస్సేన్‌సాగర్ జంక్షన్ మరియు జేమ్స్ స్ట్రీట్ చేరి) పాత అల్లాగూడా — మెట్టుగూడ, I RSBT సీతాఫల్ మండి చేరి నార్త్ అల్లాగూడ, — రైల్వే రిక్రియేషన్ క్లబ్ మరియు రైఫిల్ రేంజి, చేరి, మచులాఆలి (న్యూ స్టాఫ్ కాలనీ చేరి, ట్రూకు, వంతెనలు మినహాయించి), నుండి కాచిగూడా (సికిందరాబాద్ మరియు సీతాఫల్ మండి వద్ద భవనములు మినహాయించి).
10. అసిస్టెంట్ ఇంజినీర్ కర్నూల్ టవున్ ...	సికిందరాబాద్ నుండి ద్రోణాచలం (సికిందరాబాద్ నుండి కాచిగూడా వరకు గల భవనములను మరియు ద్రోణాచలం మినహాయించి).

2. సాధారణముగా నిర్వహించవలసిన పనులు :—

1 నివ్వబంధినివాస గృహములు, సర్వీస్ భవనములు, రోడ్లు మరామతులు, మెయింటెనెన్స్ మరియు నిర్మాణము—
2 భవన పునర్నిర్మాణములకు మరియు స్టేషన్ల మధ్య క్రొత్త వంతెనల నిర్మాణములకు అవసరమైన నిర్మాణ సామగ్రి, ఇతర పరికరములు సరఫరా చేయుట.
3 దూర్దులందు అదనపు లూపులకు మట్టిపనులు.
4 శానిటరీ, వాటర్ సప్లయి పనులు.
5 ట్రూకుకు అవసరమైన రాతి కంకర సరఫరా.
6 రోడ్లకు ఆస్ఫాల్టింగ్ చేయుట.

3. కాంట్రాక్టు యొక్క అంచనా విలువను అనుసరించి ఈ క్రింది పద్ధతుల ప్రకారము గుర్తింపబడిన కంట్రాక్టర్ల జాబితా వేరువేరుగా, కంట్రాక్టర్లు నిర్వహించగల స్వామిత ప్రకారముగా జాబితాలు తయారు చేయుదురు.

(1) రు. 1 లక్ష వరకు
(2) రు. 1 లక్షకు మించి రు. 5 లక్షల వరకు

4. రైల్వేల కాంట్రాక్టులు నిర్వహించుటకు తగిన శక్తి కలిగియుండి, సామర్థ్యము ఉన్న కంట్రాక్టర్లు ఈ క్రింది సమూహాలో లిఖితపూర్వకమైన ఋజువును దాఖలు పరచవలెను

1. ధరావతు :— కంట్రాక్టర్లు ధరావతు డబ్

గుంటూరులో సమ్మె విరమణ సంచలనం

సమ్మె ఫలితం పట్ల ఎన్. జి. వో. ల అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 8: ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు చాలా నెలల క్రితం సమ్మె పరిష్కారమైన తీరుపట్ల ఫలితం పట్ల చాలా అసంతృప్తిని వ్యక్తం చేశారు. తమ కోర్కెలు తీరనందువల్ల రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘం చేపట్టిన యీ ఒప్పందం పట్ల ఉద్యోగులు సంతోషంగాలేరు అని ఎన్. జి. వో.ల జిల్లా సంఘం ప్రతినిధి ఒకరు అన్నారు. కోర్కెలకు ప్రాధాన్యత అంగీకరించక పోగా సమ్మె కాలాన్ని సెలవుగా పరిగణించడం లేదు. తొలగింపు సమ్మెకాలాన్ని సెలవుగా పరిగణించేవారు. అయితే ఒప్పందాన్ని గౌరవించి సమ్మెలో తాము ఉద్యోగాలలోచేరిపోయామని ఆ ప్రతినిధి అన్నారు. కొంతమంది ఎన్. జి. వో.లు యీ ఒప్పందం ఆత్మహత్యా సదృశమని పేర్కొన్నారు. కొంతమంది సేలులేని తరగతి ఉద్యోగులు సంఘం యీ ఆందోళనం ద్వారా తమకు యిక్కట్టు తెచ్చిపెట్టిందని అన్నారు. తాము సమ్మెకాలంలో చేసుకున్న అప్పులు తీర్చుకోడమేగాక యిప్పుడు అప్పులుగా యివ్వబడే పైకాన్ని కూడా సెలవా తీర్చాలి అని కారు అసంతృప్తి వెలిబుచ్చారు.

56 రోజులుగా సూచిస్తూ ఆనేక ఆఫీసులు పిన్న తిరిగి తెలుపబడ్డాయి. ఉద్యోగుల పరిస్థితి కనికరం కనబడ్డది. రెండు కూపులుగా కక్షలకుతావ కడిపుపు తమ కాగితాలు కదులుతాయనే ఆశతో ప్రజలు అనేక కార్యాలయాల దగ్గిర గుమికూడారు.

(శ్రీ కె. నాగయ్య (ఎం. ఎల్. సి.), పి.పి.ఇ. (పీడీయూనియన్ నాయకులు) మాత్రం ఒప్పందం ఒక విజయం అని పేర్కొన్నారు. అందుకు కారణంగా ఉద్యోగులు ప్రభుత్వ హెచ్చరింపులకు లొంగకుండా సమ్మెకాలమంతా ఆదర్శవంతంగా ధీటుగా పుండటమేనని ఆయన పేర్కొన్నారు. విజయానికి కొలత ఇచ్చే కేవలం డబ్బు మాత్రమే కాదు దాని మన్యంగా యిరవైకాలం సమ్మెచేసి ఆంధ్ర ప్రభుత్వోద్యోగులు రికార్డు స్థాపించారు కాని ప్రభుత్వ పైకి అని అవ్యాయింగా పుట్టిది అని అయన అన్నారు.

ఆయన కొత్తకాంగ్రెసు నాయకులు సమ్మె విరమణం శ్రీ బ్రహ్మానందరెడ్డి ముందుకు తీసుకున్న పైకానికి విజయంగా పేర్కొన్నారు.

నీదిఎలావున్నా ఈ సందర్భంలో ఆవరణంగావున్నది. తాత్కాలికోద్యోగులు ఈ కష్ట కాలంలో వారి ఉద్యోగాలు దక్కుతాయన్న నమ్మకానికి అందదారుకంగా వున్నది.

మొన్న అక్కడ జరిగిన గుంటూరుజిల్లా గ్రామసంచాయతీ సిబ్బంది సంఘ వార్షిక సమావేశంలో ప్రభుత్వానికి సంచాయితీ సిబ్బంది, జిల్లా కలెక్టర్‌లకు కూడా ఇతరశాఖలలో వారికి మున్నున్న ప్రమాణంలో జీతభత్యాలు విధ్యాలు టేయాలన్న విజ్ఞప్తి చేయటం జరిగింది.

సంచాయితీ ఉద్యోగంలో 86వ సెక్షన్ కింద గ్రామ సంచాయితీలో పని చేస్తున్న వారికి వర్తించు విధుమాలు అమలు చేయాలి వారు కోరారు.

(శ్రీ జి. హెచ్. నాగిశూపజాలార్యులు సమావేశాన్ని ప్రారంభిస్తూ సంచాయితీ ఉద్యోగులు తమ రాష్ట్ర స్థాయిలు సంఘాన్ని మంచి బలమైనదిగా చేసుకోవాలని సూచించారు. తర్వాత సంచాయితీ అధికారి శ్రీ టి. జేవీ కుమారశాస్త్రి అధ్యక్షతన సమావేశం ఉద్యోగుల కష్టసుఖాలు ఆలోచించి తమ శక్తి మేరకు సహకారం అందజేస్తామని అన్నారు.

రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వరశర్మ, శ్రీ జె. యస్. ఆర్. ఆంజనేయులుగుప్తా, జి. బి. కృష్ణదాసులు అన్ని తరగతులు సంచాయితీ ఉద్యోగులు తమ హక్కులకై కలసికట్టుగా పోరి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘానికి అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా ఆ సభలో శ్రీయులు కె. బి. కృష్ణదాసు, ఎస్. సాంబశివరావు బి. మోహనరెడ్డిగార్లను ఎన్నుకున్నారు.

కర్నూలులో సమ్మె విరమణ సంచలనం

కర్నూలు, జూన్ 8: కర్నూలు జిల్లా కార్యాలయాలలో నిన్న ఉదయం ఉద్యోగులందరూ వచ్చి చేరారు.

రాష్ట్ర లీడర్ల పైదరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఏ. ఎలిమ్‌బాబ్ సమ్మె ఫలితం పట్ల అసంతృప్తి వ్యక్తంచేసినా, లీడర్‌లంతా గట్టి ఐకమత్యాన్ని ప్రదర్శించారని పశ్చాత్తాపం వెలిబుచ్చారు.

—:o:—

నకసారిలో 100 ఏళ్ళనాటి ప్రభుత్వ రికార్డు దగ్ధం

మూరత్, జూన్ 8 : నకసారిలో ఇటీవల కూష్టుత్‌దార్ కార్యాలయంలో జరిగిన పెద్ద అగ్ని ప్రమాదంలో సుమారు 100 సంవత్సరాల నుంచీ వస్తున్న ప్రజల రికార్డులు, సివిల్ రికార్డులు జప్తు పత్రాలు తగులబడిపోయినట్లు తెలుస్తోంది.

నకసారి ఫరవాలో 7 అడుగులకు వ్యాపించిన ఈ మంటలో వాటిలో కొన్నిటికే నష్టం కలిగింపిన్నై.

మూరత్, నవసారి, బిలిమోరా, బుల్సార్ మరియు పచ్చుర్ అగ్నిమాపక యంత్రాలు 10 గంటల పేపు ప్రయత్నించి మంటలను చెలరేకుకు చల్లార్చగలిగినవి.

అగ్నిమాపక సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

జరిగిన నష్టం ఎంతో, మదింపు జరుగుతున్నది.

భారతీయ యువజన సంఘం

కృష్ణాజిల్లా ప్రతినిధుల సభ

విజయవాడ, జూన్ 8: భారతీయ యువజనసమితి కృష్ణాజిల్లా ప్రతినిధి సభ శ్రీ గొట్టిపాటి మురళిమోహన్ అధ్యక్షతన జరిగింది. సుమారు 400 మంది ప్రతినిధులు హాజరయినారు.

శ్రీ బోయి వెంకటేశ్వరరావు ప్రారంభోపన్యాసం గావించారు.

మన నిత్యజీవితములోని లోటుపాటులే ముఖ్యంగా మన జిల్లా పారిశ్రామికంగా పురోగమించక పోవడానికి, నిరుద్యోగ సమస్యకు కారణమని శ్రీ కాకర్ల సుబ్బారావు పేర్కొన్నారు.

మన వృత్తులను చిన్నమూలధనాలు కలవాల చదువులచేత్రి చివరకు నిరుద్యోగములోకి నెట్టబడుతున్న యువజనుల పరిస్థితిని భారతీయ రైతేమజ్దూర్ సంఘం కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ వివరించారు. శ్రీ కొమ్మ వెంకటరత్నం కూడా ప్రసంగించారు.

యువజన సంఘటనా వ్యవస్థకలను రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు వివరించారు.

విద్యార్థి ప్రతినిధి శ్రీ దొడ్డపనేని నాగదేవరావు విద్యార్థులు ఎదుర్కొంటున్న యిబ్బందులను వివరించారు.

మన సంస్కృతి పాలనాదాయాలను యువజనులు ఏ విధంగా అభివృద్ధిచేస్తున్నారో డాక్టర్ ఎమ్. నాగేశ్వరరావు వివరించారు.

శ్రీ డి. శాగేశ్వరరావు కూడా ప్రసంగించారు.

పోట్యభస్తున్నకాలంలో గల లోటుపాటులను శ్రీ కె. వి. సుబ్బారావు వివరించారు.

చిన్నతరహా నీటిపనుల అభివృద్ధి అవసరతను రాష్ట్ర భారతీయ యువజన సంఘ కన్వీనర్ శ్రీ ఎల్. ఎస్. రాజు వివరించారు.

ఉదయం 9.30 గంటలకు పటమట ప్రాథమిక పాఠశాలలో కన్వీనర్లలో ఒకరైన శ్రీ వీరమాదేని సుబ్రహ్మణ్యేశ్వరరావు భారతీయ జనసమితం పతాకాన్ని గ్రహణ గావించారు.

మంత్రులకు శిక్షణ శిబిరాలు

వారణాసి, జూన్ 8 : పరిపాలనను సక్రమంగా నిర్వహించడానికి వివిధ రంగాలలో పాల్గొనబడిన శాస్త్రీయ పరిజ్ఞానం గురించి మంత్రులు తెలుసుకుని ఉండాలని గవర్నర్ శాస్త్రీయ రంగంలో సదస్యులు గురించి వారికి తెలియ జేయటానికి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని కేంద్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ ఎం. పి. మొన్న సూచించారు.

ఎన్నికలలో గోష్టి ఆనే కార్యక్రమంలో మొన్న యువజన శ్రీ యాదవ్ ప్రసంగించారు. వ్యవసాయ రంగంలోనూ, ఆణు రంగంలోనూ సాధించబడిన విజయాలను మంత్రులు తెలుసుకోవ లేక పోతే వారు అభివృద్ధి ప్రణాళికలో రచనలను ఎలా సాగించగలరు అని శ్రీ యాదవ్ అన్నారు.

త్వరితగతిలో ప్రణాళిక సాధనకు పరిపాలనా రంగంలో ప్రాథమిక మార్పులు రావాలని కూడా ఆయన అన్నారు.

"బంగ్లాదేశ్ విముక్తికై చివరిదాకా పోరాటం"

విదేశాల సహాయం వున్నా లేకపోయినా కొనసాగుతుందని ఒ షాని ప్రకటన

బంగ్లాదేశ్, జూన్ 7 : ప్రపంచంలోని దేశాలు సహాయం అందజేసినా అందజేయకున్నా సరే బంగ్లాదేశ్ ప్రజలు తమ పోరాటాన్ని అమరత్వమైనంత కాలం కొనసాగిస్తారని జాతీయ అవామీ పార్టీ నాయకులు శ్రీ ముజిబుల్ రహ్మాన్ భాషాని ప్రకటించారు. బంగ్లాదేశ్‌లో నుర్కు తెలియని ఒక ప్రాంతం నుంచి ఒక పత్రికా ప్రకటన జారీ చేస్తూ మవులాలా భాషాని నేను తూర్పు బెంగాల్ అంతటా 10 లక్షలమంది వీరస్వర్గం పొందిన బంగాలీల రక్తపుమరకలున్నాయి అని, వీరులై ప్రవహిస్తున్న ప్రజల నెత్తురు నుంచి స్వతంత్రం తప్పక ఉదయిస్తుంది అని పేర్కొన్నారు.

ఇప్పుడు ప్రజలు తమ సర్వస్వాన్ని వదులుకొని పోగొట్టుకున్న ఈ పోరాటం కేవలం రాజకీయపు హక్కుల కోసమే కాదు ఆర్థిక వ్యత్యాసాలను తొలగించేటందుకు కూడా ఈ పోరాటం సాగుతున్నది. కనుక ఈ పోరాటం రాజీ పడి ముగించడం అనేది జరుగదు. అంతిమ లక్ష్యం సాధించి తీరుతాము అని శ్రీ భాషాని ఉద్ఘాటించారు.

భారతదేశం కేవలం మానవతా భావంతో బంగ్లాదేశ్ ప్రజలకు అందజేస్తున్న సహాయానికి తూర్పు బెంగాలీలు, సర్వదా కృతజ్ఞులై ఉండగలరని శ్రీ భాషాని ఉద్ఘాటించారు.

విదేశీ సహకారం వాతావరణం మెరుగుదల

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 8 : పరిశ్రమలలో విదేశీ సహకారానికి సంబంధించిన వాతావరణం మెరుగుపడుతున్నదని, పారిశ్రామికాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ మనశ్యామ్ ఒజా నిన్న రాజ్యసభలో చెప్పారు.

విదేశీ సహకారానికి సంబంధించి 1968లో 132 సంస్థలకు, 1969లో 135 సంస్థలకు అనుమతి నివ్వగా 1970లో అది 183 కి పెరిగిందని ఆయన శ్రీ ఎం. కె. మెహతా ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

కొన్ని ప్రత్యేకరంగాలలోనే విదేశీ సహకారాన్ని భారత్ కోరుతున్నదని ఆయన అన్నారు. దేశీయంగా సెక్కు రంగాలలో సాంకేతిక సామర్థ్యం యిప్పుడు పెరిగిందని, అత్యవసరం కాని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎరువు తెచ్చుకోవడాన్ని నివారించేందుకు ఇప్పుడు యిలాంటి నిరక్షణ చూపబడుతున్నదని ఆయన వివరించారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ ఆర్థిక విధానానికి అనుగుణమైన విదేశీ సహకారాన్ని ప్రభుత్వం అనుమతిస్తున్నదని, మన నియమతులు, దేశీయమైన సాంకేతిక పరిజ్ఞానం విదేశీ సహకారం వల్ల దెబ్బతినరాదని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన తెలిపారు.

విదేశీ సహకారాన్ని అనుమతించే విషయంలో ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తున్నదని శ్రీ ఎ. జి. కులకర్ణి ఆరోపణను ఆయన తిరస్కరించారు.

టెలివిజన్ రిసీవర్లు ఉత్పత్తి చేయడానికి చాలినంత సాంకేతిక పరిజ్ఞానం దేశంలోనే లభ్యమవుతూండగా, టెలివిజన్ రిసీవర్లు ఉత్పత్తికి ఒక విదేశీ కంపెనీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందని శ్రీ కులకర్ణి చెప్పారు. దేశంలో కంప్యూటర్లు ఉత్పత్తి అవుతున్నప్పటికీ, ప్రభుత్వం కంప్యూటర్లు ఉత్పత్తికి ఒక ఇటలీ సంస్థ సహకారాన్ని పొందుతున్నదని, ఆయన అన్నారు.

పార్టీల కలయికపై సంజీవరెడ్డి సూచన

శ్రీ బ దివికా పిట్టి పార్టీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8: దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకంకావాలి అని శ్రీ నీలం సంజీవరెడ్డి చేసిన సూచనను యస్. యస్. పి. నాయకుడు శ్రీ బద్రివిశాల్ పిట్టి నిన్న ఒక ప్రకటనలో పొగిడారు.

ఈ పార్టీ కలయిక విషయంలో చొరవ తీసుకునే విషయంలో పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరేకు పూర్తిగా బాధ్యత నప్పగించిన శ్రీ సంజీవరెడ్డి కూడా చొరవ తీసుకోవాలని యస్. యస్. పి., పి. ఎస్. పి. యీకనుపుతూనే ఆశిస్తున్న యీ తరుణంలో యీ విన్న పార్టీల కలయిక సూచన చక్కదిద్దుచున్న అని శ్రీ బద్రివిశాల్‌పిట్టీ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తాను హైదరాబాద్‌లో గాని లేక అయన స్వగ్రామంలోగాని కలుసుకుని యీ సూచన విషయాన్ని సంధించిస్తానని శ్రీ పిట్టి అన్నారు.

దేశంలో తలఎత్తుతున్న విపరీత పరిస్థితులలో సభ్యతగా వుంచి అనుభవంవున్న శ్రీ సంజీవరెడ్డి యీ విషయంలో అత్యవసరమైన చర్యలు తీసుకుంటారని తాను ఆశిస్తున్నట్లు శ్రీ పిట్టి ఆ ప్రకటనలో అన్నారు.

రు. 500, రు. 100 కరెన్సీ విలువ రద్దు: పాకిస్తాన్ చర్య

న్యూఢిల్లీ, జూన్ 8: పాకిస్తాన్ తన రు. 500, రు 100ల కరెన్సీ నోట్ల విలువను రద్దుచేసింది.

తూర్పుపాకిస్తాన్‌లోని ట్రెజరీలనుంచి, బ్యాంకులనుంచి భారీ పత్రాన కరెన్సీనోట్లు అక్రమంగా తీసుకుని పోవడం జరిగినందున ఈచర్య తీసుకోవలసి వచ్చిందని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

కరెన్సీనోట్ల విలువను రద్దుచేస్తూ సైనిక ప్రభుత్వం జారీ చేసిన శాసనం తక్షణం అమలులోకి వచ్చిందనీ, రు500, రు 100లు నోట్లు చెల్లవనీ అది వివరించింది.

జై బంగ్లా అనీ, బంగ్లాదేశ్ అనీ ముద్రవున్న కరెన్సీ నోట్లు చెల్లవనీ కూడా సైనిక శాసనం తెల్పింది.

ప్రాంతీయ భాషతోపాటు ఇంగ్లీషులో కూడా బోధన

నసాగాలని దక్షిణదేశ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశం అభిప్రాయం

హుబ్లీ, జూన్ 8: డిగ్రీకోర్సులలో ప్రాంతీయభాషతోపాటు ఇంగ్లీషునుకూడా బోధనాభాషగా కొనసాగించేందుకు దక్షిణదేశ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు నిన్న ఏకగ్రీవంగా సుముఖత వ్యక్తం చేశారు.

దక్షిణదేశ విశ్వవిద్యాలయాలలో మూడు సంవత్సరాల కాలపరిమితితో డిగ్రీకోర్సు లను ఒకే విధంగా నిర్వహించాలని కూడా ఇక్కడ మూడు రోజులపాటు కొనసాగిన తమ సమావేశంలో ఉపాధ్యక్షులు నిర్ణయం చేశారు.

వివిధ సాంస్కృతిక రీతులను విద్యార్థులకు పరిచయం చేసేందుకు విశ్వవిద్యాలయాలు పరస్పరం విద్యార్థులను మార్పిడి చేసుకుని కొద్దికాలంపాటు అట్టిపెట్టుకోవాలని సమావేశం సూచించింది. ఈ పథకానికి విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం ఉదారంగా సహాయం చేయాలని కూడా అది విజ్ఞప్తి చేసింది.

కర్నాటక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుని అధ్యక్షతను జరిగిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రులైన, బెంగుళూరు, మద్రాసు, మదురై ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, పైదరాబాదు వ్యవసాయశాస్త్రాల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు హాజరయ్యారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం సమస్యను కనీసస్థాయికి తెచ్చేందుకు తీసుకోవలసిన చర్యలను గూర్చి సమావేశం సవివరంగా చర్చించింది. విశ్వవిద్యాలయాల సిండికేట్ సంఘం రాష్ట్ర ప్రభుత్వాల లోపాలతో విశ్వవిద్యాలయాలు యువజనులకోసం మానికి సరిగా కట్టుదిట్టమైన కార్యక్రమాలను చేపట్టాలని సమావేశం అభిప్రాయపడింది.

విద్యాసంవత్సరంలో కాల విభాగాలను విస్తరించడంలోనూ, పరీక్షలు పెట్టడంలోనూ, ఫలితాలు ప్రకటించడంలోనూ ఒకేవిధమైన పద్ధతిని అనుసరించే విషయాన్ని యు.జి.సి. ఉపసంఘం ఏ పద్ధతులను ప్రాతిపదికగా తీసుకోవాలనే విషయంలో నిర్ణయించుకున్నది.

వైద్యశాస్త్రచరిత్రను, వైద్య విద్యా సంబంధిత పేర్లను, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. జగన్నాథరెడ్డి సేకరించి సమావేశం ఆమోదించింది.

రెండేళ్ళ సీనియర్ సెకండరీ కోర్సును ప్రవేశపెట్టిన పక్షంగా జూనియర్ కాలేజీలను ఏర్పాటుచేసి, ప్రీప్రొఫెషనల్ కోర్సులను రద్దుచేస్తుంటడం పట్ల దక్షిణప్రాంతంలో టి. ఇ., ఎం. బి. బి. యస్.వంటి సాంకేతిక కోర్సుల కాలవ్యవధిని తగ్గించే అవకాశాన్ని ప్రతి విశ్వ విద్యాలయం పరిశీలిస్తుంది.

ఏటా స్వాతంత్ర్యదినాలను తిరిపే ప్రస్తుత పద్ధతిని విడనాడి, కళాశాల ద్వారా డిగ్రీలు పంపిణీ చేసేటప్పుడు కూడా డా. జగన్నాథరెడ్డి సూచించారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయాలు ఆయా విశ్వ విద్యాలయాలకు విడివిడిగా నిర్ణయాన్ని వదిలిపెట్టాలని సమావేశం నిర్ణయించింది.

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ

నేతాదికారి ఇనపో మిగతావారు ఏకగ్రీవంగా ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 8 : కొందరు సీనియర్ నాయకులు జరిపిన కృషి ఫలితంగా ఒక్క కోశాధికారి మినహా కొత్తకాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వహణాధికారు లందరూ నిన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వివిధ పదవులకు పోటీ చేయడానికి సిద్ధపడిన అభ్యర్థులందరూ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ విజ్ఞప్తిమేరకు కట్టుబడి తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నారు.

శ్రీయుతులు దర్బారిసింగ్ (లోక్‌సభ) బిజేశ్ కులకర్ణి (రాజ్యసభ) ఉపనాయకులుగా ఎన్నికయ్యారు.

మూడు కార్యదర్శి పదవులు శ్రీయుతులు రామకృష్ణసింగ్, తులసీదాస్‌దాస్ (లోక్‌సభ), కృష్ణకాంత్ (రాజ్యసభ)లకు లభించాయి.

వీరు ముగ్గురు యంగ్ టర్క్స్.

—:o:—

కలకత్తాలో గాలివాన

కలకత్తా, జూన్ 8 : కలకత్తా, దాని పరిసర ప్రాంతాలలో నిన్న తెల్లవారు జామున 98 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయి. దానితోపాటు భారీవర్షం కూడా కురిసింది.

రాత్రి 8 గంటలకు కూడా వర్షం పడుతూనే ఉన్నది. అప్పటివరకు 85.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఇండియన్ ఎయిర్ లైన్స్‌వారు కలకత్తా నుంచి వెళ్ళవలసిన అరు విమానాల ప్రయాణాన్ని రద్దుచేశారు.

బాహ్యతీయుల ఆయుధాలు విదేశాలకు ఎగుమతి

లోక్‌సభలో మంత్రి వెల్లడి: సాంప్రదాయక ఆయుధాల ఉత్పత్తిలో స్వావలంబనం

న్యూఢిల్లీ, జూన్ 8: ఆయుధ కర్మాగారాలలో కార్మికుల పాత్ర ఏ విధంగా వుండాలన్న విషయంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న లోక్‌సభలో శ్రీ ఎస్. ఎమ్. జెవర్డీ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇటీవల నిర్మాణం చేయబడిన రక్షణ పరికరాల ఉత్పత్తి వ్యవహారాల సంఘంలో కార్మికులకు ప్రాతినిధ్యం వుండదని, పాలనా నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ సంఘం నిర్మాణం చేయబడిందని మంత్రి చెప్పారు.

సాంప్రదాయకమైన ఆయుధాల ఉత్పత్తిలో భారత్ దాదాపుగా స్వావలంబనం సాధించినదని ఏటిలో కొన్ని విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నవని ఆయన చెప్పారు. అయితే ఏయే దేశాలకు ఎన్నెన్ని ఆయుధాలను ఎగుమతి చేస్తున్నదీ వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

ఒంటినొప్పా?

పోగొట్టుటకు ఒకే ఒక సారిడన్ 'టోప్' చాలును! మీకు హాయి నవోల్లాసమును కూడ కలుగును!

HTA-VT.246

నల్లులా?

మీరు నల్లుల్ని చంపాలా? సైటాక్స్ గల క్రొత్త టిక్-20తో మూక ఉమ్మడిగా చంపండి.

క్రొత్త టిక్-20

ఎక్కువ నల్లులను, ఎంతో త్వరగా చంపుతుంది.

టాటా పైజన్ ఉత్పత్తి

మీకు తెలుసా జిఎస్ఎఫ్‌సి వారి

అమోనియమ్ సల్ఫేట్ లో

నైట్రోజిన్‌తో బాటు అన్ని పంటలకు లాభదాయకమైన గంధకం (సల్ఫర్-23.7%) కూడా కలిసి ఉన్నదని?

పైరు పెరుగుతున్నప్పుడు గంధకం వెయ్యకపోతే పైరు పచ్చబడి బలహీనమవుతుంది. అందువల్ల దిగుబడి తగ్గిపోతుంది.

★ ★ ★

అన్ని పంటలకు మూలాధారమైన ఫర్టిలైజర్‌గా గంధకం కూడిన అమోనియం సల్ఫేట్ వాడండి. నైట్రోజిన్ ఎక్కువగా వాడవలసి వచ్చినపుడు జిఎస్ఎఫ్‌సి వారి 'సమృద్ధ' యూరియాను ఉపయోగించండి.

★ ★ ★

భూమి ఉపరితలముపై వెయ్యవలసిన ఫర్టిలైజర్‌గా జిఎస్ఎఫ్‌సి వారి 'సమృద్ధ' యూరియా వారంవారం వాడండి

మీకవసరమైన గంధకముతో కూడిన అమోనియమ్ సల్ఫేట్ మరియు 'సమృద్ధ' యూరియా ఫర్టిలైజర్ కోసం దగ్గరలో వున్న కాంపోస్ ఇండియా లిమిటెడ్ వారి డీలర్లను సంప్రదించండి లేక ఈ క్రింది చిరునామాకు వ్రాయండి!

జనరల్ మేనేజర్ (కామర్స్)
గుజరాత్ స్టేట్ ఫర్టిలైజర్స్ కంపెనీ లిమిటెడ్
ఫర్టిలైజర్ నగర్,
జిల్లా: బరోడా

GSFC/71/AP/TEL

గంటల పంచాంగం

శ్రీవికారినామ సం. జ్యేష్ఠ బ. పాడ్యమి 1971 వ సం. జూన్ 9, బుధవారం బుధ : బ. పాడ్యమి : తె. 5.06 నక్షత్ర : సా. 4.24, వర్జ్యం : రా. 12.25 మొదలు 2.01 వరకు.

1971 వ సం. జూన్ 10, గురువారం గురు : బ. విదియ : తె. 4.14. మూల : సా. 4.28, వర్జ్యం : సా. 2.52 మొదలు 4.28 వరకు. రాత్రి 1.57 మొదలు 3.32 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరిరించిన
పనివల ఉత్పత్తియము ఈ మనంబునకు దా
నొకటకు నవి ప్రేయకునికి
సిద్ధాంతము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ వికారినామ సం. జ్యేష్ఠ బ. పాడ్యమి బుధవారం

చిన్నకారు వ్యవహారం

—:o:—

పూర్వం ఈ చిన్నకారు వ్యవహారం దిన దినము ప్రశ్నింపబడుతూ ఉండేది. రాష్ట్రాలలో కూడా ఆ కారు కర్మాగారాలను సాధించాలని అహమహమికలు సంభవించాయి. ఆ తరువాత ఏకారణం చేతనో ఆ తర్జన్ కొంత తగ్గి, స్కూటర్లు మొదలైన వాటి వ్యవహారంతో ప్రచారం అవుతూ వచ్చింది. ఇప్పుడు కూడా కొత్త స్కూటర్ కర్మాగారాల విషయం వస్తూ ఉంది. ఇది సహజం కూడాను. కాని ఈ మధ్య మళ్ళీ చిన్నకార్ల వ్యవహారం కూడా పైకి లేచింది.

కేంద్ర పరిశ్రమల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ మనవ్వాల్ వేజ ఇటీవల లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ సాలుకు 50 వేల చిన్నకార్ల చొప్పున ఉత్పత్తి అయ్యేందుకు వీలుగా ప్రైవేటు రంగానికి లైసెన్సు ఇవ్వడం గురించి ఆలోచన జరుగుతున్నదని, ఆ ధ్య పైనంత త్వరలో ఆ లైసెన్సు ఇవ్వడం జరగనున్నదని చెప్పారు.

బాగానే ఉంది. కాని దారి వ్యయంతో బాధపడుతున్న భారత దేశంలో సామాన్య మానవుడికి ఈ చిన్నకారు ప్రయోజనం ఏమి ఉంటుంది? పైగా ఇందువల్ల వచ్చే ఈ చిన్నకార్ల నిర్మాణం వల్ల సోషలిజం వస్తుందా? చిన్న కార్లను పెద్ద ఎత్తున నిర్మిస్తే, అప్పుడు ఆ చిన్నకారును సామాన్య మానవునికి అందుబాటులో ఉండే ధరలో నిర్మాణం చేయడం సాధ్యమవి అంతేగాక ఈ పరిశ్రమలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే అప్పుడు ఆర్థిక వ్యవస్థకు కొంత ఉక్కుమను ఏర్పడ్డట్టేగాక నిరుద్యోగ సమస్యకు తీర్పుడానికి కూడా వీలుకలుగుతుందని వాదించవచ్చు కాని ఆ కారు ఎంత చౌకగా తయారవుతుంది, ఎంత మంది కొనగలరు అన్న ప్రశ్నకు ఇచ్చిన సమాధానం కుదరదు.

పట్టణ ప్రాంతాలలో రవాణా కార్యాలు అధికం చేయాలి అంటే, అందుకు స్కూటర్లు మొదలైనవే చాలు. వాటిని సరసమైన ధరలకు అభ్యం కాగల పద్ధతిలో ఉత్పత్తి చేయగలిగినప్పుడు సామాన్య తరగతుల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మరి ఈ చిన్న కారుకు అటువంటి ధరలో, అంత విరివిగా ఉత్పత్తి చేయడం సాధ్యం అవుతుందా?

దేశంలో చూస్తే అనేక ముఖ్యమైన ప్రాజెక్టులు, కార్యక్రమాలు ధనాభావంవల్ల పూర్తి కావడంలేదు. ఏ రాష్ట్రాన్ని చూచినా ఇందుకు ఉదాహరణలు కన్పిస్తాయి. నిజంగా ప్రజలకు అభివృద్ధిని దగ్గరకు తెచ్చే పనులు ఇంతా అరేకం జరగవలసి ఉన్నాయి. వేసవి వచ్చిందంటే మంచి నీళ్ళుకూడా కరువు అవుతున్న ప్రాంతాలు ఉన్నాయి. ఇటువంటి పనులు ఎన్నో జరిగి ప్రజలకు నిజమైన అభివృద్ధి సాధించి పెట్టవలసి ఉండగా, ప్రైవేటు రంగంలోగాని, ప్రభుత్వ రంగంలో గాని ఇటువంటి చిన్న కార్ల ఉత్పత్తి ఆలోచన ఎంతవరకు సమంజసం అని అనిపిస్తుంది.

పట్టణాలలో, పల్లెలలో, ప్రయాణ సౌకర్యపు రద్దీ ఉంది. అది ఈ చిన్నకార్ల ఉత్పత్తి మూలంగా తీరుతుందా? ఎక్కువ బస్సులను నిర్మించి, ఎక్కువ బస్సులను నడిపించి, ఎక్కువ రూట్లు రవాణా క్రిందకు తీసుకు రావడంవల్ల సమస్య తీరుతుందా? పెట్రోలుబడికి విరుద్ధంగ సమస్యా పరిష్కారానికి ఈ బస్సుల నిర్మాణం కూడా ఉపయోగపడుతుందిగదా! పైగా చిన్నకారుకన్నా బస్సులు ఎక్కువ మందికి సౌకర్యంగ ఉంటాయి.

కాబట్టి ఈ అన్ని వ్యవహారాలను గురించి ఈ సందర్భంలో ఆలోచించవలసి ఉంటుంది. సామాన్య మానవుణ్ణి ఉద్ధరించడానికి ఖర్చుతో కూడుకున్న ఆలోచనలు చేయవలసి వచ్చిన—బహుజనులకు—ఎట్లా పెట్రోలుబడులను వినియోగించడం వలన గరిష్ఠ ప్రయోజనాలు సంభవం అవుతాయి అన్న దృష్టితో ఇటువంటి అన్ని విషయాలను ఆలోచించవలసి ఉంటుంది.

—:o:—

ఎగుమతి, దిగుమతి వాణిజ్యంలో విదేశీ ద్రవ్యవిష్కం

రాజ్యసభలో చవాన్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 8 : ఎగుమతి, దిగుమతి వాణిజ్యంలో వర్తకులు ధరలను అదుపు రేట్లకంటే ఎక్కువగాను, కొన్నిసందర్భాలలో తక్కువగాను చూపుతున్న కారణంగా సాలీనా 50 నుంచి 70 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యాన్ని నష్టపోతున్నామని నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రి (శ్రీ వై. బి. చవాన్ తెలియ జేశారు.

శ్రీ చిత్తబాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై వివరాలు చెప్పారు.

ఒక పరిశీలక సంఘం ఈ విషయాలపై ఒకనివేదికను అందజేసిందని, ప్రభుత్వం దీన్ని పరిశీలిస్తున్నదని మంత్రి తెలిపారు.

'ఎయిర్ ఇండియా' సంస్థ వ్యాపార ప్రకటనలలో భారత్ మ్యాపులు

సక్రమంగా వుండేటట్లు చర్యలు: రాజ్యసభలో మంత్రి కరన్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8: భారత పరిధార్థులు సక్రమంగా చూపనటువంటి మ్యాపులు విదేశాలలోని తన వ్యాపార ప్రకటనలలో ప్రచురించకుండా ఎయిర్ ఇండియా సంస్థ తగు చర్యలు తీసుకున్నదని నేడు రాజ్యసభలో పౌరవిమానయాన శాఖమంత్రి డాక్టర్ కరన్‌సింగ్ చెప్పారు.

1969 డిసెంబరులో ఎయిర్ ఇండియా సంస్థ ఒక వ్యాపార ప్రకటనలో ప్రచురించిన మ్యాపు గురించి శ్రీ జ. పి. మాథుర్ అడిగారు.

జమ్మూ, కాశ్మీర్ భారత్‌లో తేటట్లు ఈ మ్యాపులో చిత్రించబడింది.

శ్రీ కరన్‌సింగ్ సమాధానమిస్తూ అది అమెరికా వ్యాపార ప్రకటనల సంస్థ వారు అందజేసిన మ్యాపు అని, ఎయిర్ ఇండియా అధికారులప్పటికి రాగానే ఆ మ్యాపు గల ప్రకటన ఉపసంహరించడం జరిగిందని చెప్పారు.

ఆ మ్యాపులో సరిహద్దులు పొరపాటువి తప్పుగా చిత్రించబడినవని, ఈ విషయంలో దురుద్దేశం లేదని మంత్రి పేర్కొన్నారు.

శ్రీ బి. కె. కపూర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ వ్యాపార ప్రకటనకు సొమ్ము చెల్లించినదీలేనిదీ వివరాలు తనకు తెలియవని వ్యాపార ప్రకటనకు చెల్లింపు పరిశీలన జరుగుతుందని చెప్పారు.

ఎయిర్ ఇండియా ప్రకటనలు బహుళ ప్రచారంలోకి వచ్చినవని విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్నవని శ్రీ రాజనారాయణ అడిగిన ప్రశ్నకు శ్రీ కరన్‌సింగ్ సమాధానంగా తెలియజేశారు.

ప్రయాణికులకు అందజేస్తున్న మ్యాపులు సరిగానే వున్నవని శ్రీ ఎమ్. కె. మెహతాకు మంత్రి తెలిపారు.

1971 సంవత్సరానికి వెలువడిన ఎయిర్ ఇండియా; క్యాలండర్‌లో జరీ మ్యాపు అమితిని సెక్షను రెచ్చగొట్టేవిగా వున్నవని శ్రీ భూపేష్‌గుప్త విమర్శించారు. ఆ క్యాలండరులోని మ్యాపులు కొందరికి బాగుండవచ్చునని మరి కొందరికి బాగుండక పోవచ్చునని ఇది వారి వారి అభిరుచిన్నై ఆధారపడి వుంటుందని మంత్రి శ్రీ కరన్‌సింగ్ అన్నారు.

—:o:—

అమెరికా మంత్రితో జయప్రకాశ్ చర్చలు

వాషింగ్టన్, జూన్ 8: సర్వోదయ వాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ లండన్ మరియు న్యూయార్క్ మీదుగ వచ్చారు.

ఈయన అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ జోసెఫ్ సిస్కోను నేడు కలుసుకుని బంగ్లాదేశ్ సమస్య, భారత్‌లో శరణార్థుల సమస్యల పై చర్చించారు.

బంగ్లాదేశ్ సమస్య పూర్వాపరాలను శ్రీ జయప్రకాశ్, శ్రీ సిస్కోకు వివరించారు.

అమెరికన్ నాయకులలో అంగీకారానికి రామిస్తూలో రాజకీయ పరిష్కారం సాధ్యపడదని ఆయన అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, జూన్ 8: భారత్—జర్మనీ పరిధార్థుల నిర్ణాయక సమిష్టి సంఘం నిన్న ఉదయం సమావేశాన్ని 1970—71 లో తాలు చేసిన కృషిని పరిశీలించింది.

ప్రదేశ్ కాంగ్రెసు కొత్త ఉపాధ్యక్షులు

శ్రీ సుహేంద్రనాథ్
శ్రీ రహమతుల్లాల నియామకం

హైదరాబాద్, జూన్ 8 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి శాసన సభ్యులు శ్రీ పి. మహేంద్రనాథ్‌ను శ్రీ మహమ్మద్ రహమతుల్లాను ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులుగా నామినేట్ చేశారు.

ఎ. పి. మెహబూబ్ ఏర్పాటు కాంగ్రెసు ఆర్గనైజింగ్ కార్యదర్శులలో ఒకరుగా శ్రీ కె. లక్ష్మీనారాయణరావ్‌ను నియమించారు.

—:o:—

శ్రీ పి. నరసారెడ్డి

హైదరాబాద్, జూన్ 8 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి జూన్ 9 వ తేదీన తిరుపతికి బయలుదేరి వెడతారు. 10 వ తేదీన తిరుపతిలో కార్యక్రమాలలో పాల్గొంటారు. 11 వ హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

జూన్ 15 వ విజయవాడను ఇయలు దేరి వెడతారు. 16 వ అక్కడ జరిగే మేనకూడిన సర్గాల సమావేశంలో పాల్గొంటారు. 17వ రాజధానికి తిరిగివస్తారు.

—:o:—

జైపూర్‌లో సమ్మె విరమణ

జైపూర్, జూన్ 8 : జైపూర్ పురపాలక సంఘంలోని పారిశుద్ధ్యం పనివారు 18 రోజులుగా చేస్తున్న సమ్మెను నేడు విరమించారు.

'సాల్యూట్' నౌకలో భూమిచుట్టూ రష్యన్ వ్యోమగాముల పరిభ్రమణం

మూస్కో, జూన్ 8: ముగ్గురు సోవియట్ వ్యోమగాములు తమ వ్యోమ నౌక సోయుజ—11 ను సాల్యూట్ ప్రయోగ కేంద్రంలో అనుసంధానం జరిపిన అనంతరం, సాల్యూట్ వ్యోమనౌకలో గతరాత్రి భూప్రదక్షిణం చేశారు.

సాల్యూట్ నౌకలో ఈ వ్యోమగాములు సాగించే కార్యక్రమం భవిష్యత్తులో సుదూర రోదసీ ప్రయోగాలకు తోడ్పడగలదని ఒకశాస్త్రజ్ఞుడు మాస్కో టెలివిజన్‌లో మాట్లాడుతూ వివరించారు.

గత ఏప్రిల్ 19న ప్రయోగింపబడిన సాల్యూట్ అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో అనుసంధానమై ఏ వ్యోమ నౌకలో సోయుజ—11 రెండవది.

ఆరంతకు ముందు ఏప్రిల్ 24న ముగ్గురు వ్యోమగాములతో కూడిన సోయుజ—10 వ్యోమ నౌక క్షణ్ణలోసాల్యూట్‌తో అనుసంధానమైనది కాని ఆందులోని వ్యోమగాము లెవరూ సాల్యూట్‌లోకి ప్రవేశించలేదు. సోయుజ—10 ఆ మరునాడే భూమికి తిరిగి వచ్చింది.

నాలుగు గంటల్లో పైకాల్యం గల సాల్యూట్ నౌకలో భాగాన్ని మాస్కో టెలివిజన్ ప్రదర్శించింది. ముందు సాల్యూట్ ప్రయోగ కేంద్రంలోకి చెస్ట్ ఇంజనీర్ విక్టర్ పటసయేవ్ ప్రవేశించాడు. ఆయన తర్వాత వ్లాడిస్లావ్ వోల్కోవ్ ఆయనను అనుసరించాడు. చివరిసారిగా స్క్వాడ్రన్ కమాండర్ లెఫ్టినెంట్ కర్నల్ జార్జిడోబ్రోవ్‌స్కి సాల్యూట్‌లోకి ప్రవేశించాడు. భారత కాలమానం ప్రకారం నిన్నరాత్రి 7—30 గంటలకు సాల్యూట్ వ్యోమనౌక భూమి చుట్టూ 800 పరిభ్రమణాలు పూర్తిచేసింది, ముగ్గురు వ్యోమగాములతో ఆరు పరిభ్రమణాలు పూర్తి చేసిందని టాస్ తెలిపింది.

ఈ ముగ్గురు వ్యోమగాముల ప్రస్తుత రోదసీ యాత్ర మూడు వారాలకు పరిమితం కాగలదని వేడుకుడ అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

సాల్యూట్ ప్రయోగ కేంద్రానికి మరికొందరు వ్యోమగాములు పంపి, వారం రోజులతో పాతవారిని క్రిందికి తీసుకుని వచ్చేందుకు — సోయుజ 12 భ్యాసు నౌక ప్రయోగింపబడే వచ్చునని కూడా ఈ వర్గాల వారన్నారు.

మానవుని శరీర భారరహిత స్థితిలో మూడు వారాలకు మించి తట్టుకోగలేదని, ఆ తర్వాత మానవ శరీరంలో ఏమి మార్పులు సంభవించేది చెప్పలేమని కనుక ఇది అవసరం అయితుందని ఈ వర్గాల వారన్నారు.

ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని సోవియట్ శాస్త్రజ్ఞులు తమ రోదసీప్రయోగ కేంద్రాలలో కృత్రిమ ఆకర్షణ శక్తిని సృష్టించ చేయడానికి కృషి చేస్తున్నారు. ఇది అలా ఉండగా ముగ్గురు వ్యోమగాములు సాల్యూట్ నౌకలో 312 రోజో సేటర్ల కనీసం ఎక్కువ భూమి చుట్టు పరిభ్రమిస్తున్నారు.

కృష్ణా జిల్లా పరిషత్ పాఠశాలల పరీక్షలు

ఇందూరు, జూన్ 8 : కృష్ణా జిల్లాపరిషత్ అధీనంలోని పాఠశాలలన్నింటికి జూన్ 10వ తేదీన ప్రారంభిస్తారు. ఆరు, ఎనిమిది, తొమ్మిది తరగతులకు మిగతా పాయిన పరీక్షలు ఈనెల 14, 15, 16 తేదీలలో జరుగుతాయనిజిల్లా పరిషత్ చైర్మన్ పరీక్షల బోర్డు కార్యదర్శి తెలియ జేస్తున్నారు.

నాగార్జునసాగర్ వద్ద యాత్రీకుల వసతులు

మెరుగు పరచడానికి కృషి:
రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, జూన్ 8: నాగార్జున సాగర్ వద్ద యాత్రికులకు సౌకర్యాలు పురోగమ్ము శాఖవారి సహకారంతో మెరుగుపరచడం జరుగుతుందని యాత్రికుల శాఖ ఇంచార్జు మంత్రి డాక్టర్ హరోణిని మహిషి నేడు రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నాగార్జున సాగర్‌వద్ద పున్న విశ్రాంతి భవనాలలోని క్యాంటీన్ నిర్మాణ బాధ్యతను స్వీకరించడానికి భారత యాత్రిక పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ సిద్ధపడుతున్నది గనుక కూడా ఆమె అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో యాత్రికులకు వసతులను గురించి మొన్నటి ఇక్కడ రాష్ట్ర మంత్రితో, కేంద్రమంత్రితో మధ్య సమావేశాలు జరిగినవని కూడా ఆమె వివరించారు.

—:o:—

సికింద్రాబాద్‌లో టైపురైటింగ్ పరీక్ష

జూన్ 16 ండి 18 వరకు

హైదరాబాద్, జూన్ 8 : సికింద్రాబాద్ కేంద్రంలో ఏప్రిల్ 19 నుండి 22 వరకు నిర్వహించవలసిన టైపురైటింగ్ మౌఖిక, ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 16 నుంచి 18 వరకు నిర్వహిస్తారని సాంకేతిక విద్య డైరెక్టర్ జారీచేసిన ప్రకటనలో తెలియజేస్తున్నారు. తెలుగు పండితుల (టైపింగు, ఉర్దూ పండితుల (టైపింగు హిందీ పండితుల (జూనియర్ సీనియర్) (టైపింగ్, సంస్కృతం (పరీక్ష పరీక్ష సెకండరీ గ్రేడు, బేసిక్ (టైపింగు పరీక్ష (1 సంవత్సరం కోర్సు—తెలంగాణా పాత్ర (పణాళిక) పరీక్షలు ఆరై 19 నుండి నిర్వహిస్తారు.

హరిప్రసాద్‌కు బెయిల్ నిరాకరణ

హైకోర్టుచే దరఖాస్తు తోసివేత

హైదరాబాదు, జూన్ 8 : ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి కార్యదర్శి (శీటాకూర్ వి. హరి ప్రసాద్ దాఖలు చేసుకున్న బెయిల్ దరఖాస్తు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు కొట్టివేసింది.

పోర్జరీ, నిధుల దుర్వినియోగం, మోసం లక్ష్యాలు నేరారోపణలపై రాష్ట్ర సి. ఐ. డి. వారు ఆయనను అరెస్టు చేశారు.

దిగువ కోర్టు అయిన బెయిల్ దరఖాస్తును తోసిపుచ్చింది. నేడు హైకోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేశారు.

ఈ దశలో జామీనుపై దరఖాస్తుదారుని విడుదల చేయడానికి తమకు కారణాలు ఏవీ కనిపించడం లేదని బెయిల్ దరఖాస్తుపై తీర్పు చెప్పిన వ్యాయమూర్తి శ్రీ కె. మాధవ రెడ్డి పేర్కొన్నారు.

కేసు విషయం దర్యాప్తు అలా ఉండగానే జామీను కోసం దరఖాస్తు చేయడం జరిగింది. ఆరవ నగర మేజిస్ట్రేటు మొదట జామీను దరఖాస్తును తోసిపుచ్చారు. తరువాత హైకోర్టులో ఈ దరఖాస్తు దాఖలు చేశారు.

ప్రాసిక్యూషన్‌వారు హరిప్రసాద్‌పై చేసిన ఆరోపణలు తీవ్రమైనవని అవి యింకా దర్యాప్తు చేయవలసి ఉందని వ్యాయమూర్తి పేర్కొన్నారు.

—:o:—

శ్రీ గౌతు లచ్చన్న పరిటాల

హైదరాబాద్, జూన్ 8: రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న సోమవారం సాయంత్రం సికింద్రాబాద్‌నుంచి ఇయలుదేరి జూన్ 8 వ తేదీన మచిలీపట్నం చేరుతున్నారు.

మచిలీపట్నం నుండి 11 వ తేదీన ఇయలు దేరి విజయవాడ, ఏలూరులలో పర్యటిస్తారు. 12 వ తేదీ రాజమండ్రి, పిఠాపురంలో 13 వ తేదీ కాకినాడ విశాఖపట్నాలలో పర్యటిస్తారు.

కార్యకలాపాల సద్దుమణిగి పాడుపడినట్లున్న చిటగాంగ్

అగర్తలా, జూన్ 8: వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా మూత పడినట్లు, అక్కడ పని ఏమీ జరుగుటలేదు.

ఇప్పుడు ఇవేం లేవు కేవలం కిటకిటలాడుతూ ఉండే దేవు పట్టణం చిటగాంగ్. ప్రజల కోసం నిర్మించిన బస్సులు ఏవో కొద్ది సంఖ్యలో మినహా రోడ్లపై నడపబడటం కనబడటంలేదు. రోజు నుంచి పరుగుదీసే కార్లు దగ్గరలో కూడా కార్యకలాపాలు లేక నిర్జీవస్థితిలో తయారైంది.

ఇది ఇలా ఉండగా, పట్టణంలోని నిరాయుధ పౌరులను కాల్చివేయడానికి పోలీస్, బలగాలు సైనికులు నిరాకరిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

అటువంటి సైనికులను 300 మందిని నిరాయుధులను గావించి పశ్చిమ పాకిస్తాన్‌కు పంపివేశారని వార్తలు తెలుస్తున్నవి.

ఉస్మానియా:

ఎం. ఇ. అండ్ ఎం. టెక్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 8: 1970—71లో జరిగిన పై పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థుల వివరాలు—

ఎం. ఇ. ii (సివిల్) ii సెమిస్టర్ (హైడ్రాలిక్ ఇంజనీరింగ్)

నం. 34 ఇయర్‌లేడ్డి పి. (డిస్టింక్షన్‌తో ఫస్ట్‌డివిజన్‌లో పాసైనవారు.)

నం. 36 కె. పి. (బ్యాంబుండరావు: (సెకండ్‌డివిజన్‌లో పాసైనవారు.)

ఎం. ఇ. ii (సివిల్) ii సెమిస్టర్ (సాయిల్ మెకానిక్స్ అండ్ ఫౌండేషన్ ఇంజనీరింగ్)

నం. 48వి. సత్యనారాయణ్ : (డిస్టింక్షన్‌తో ఫస్టుడివిజన్.)

ఫస్ట్ డివిజన్

37: గుబ్బల నరసింహశిట్టి.
38: పిట్టలం రాజారెడ్డి.
39 : బి. వి. కృష్ణయ్య.
40: ఎం. శిష్టవల.

ఎం. ఇ. ii (సివిల్) ii సెమిస్టర్ (స్ట్రక్చరల్ ఇంజనీరింగ్)

డిసింక్షన్‌తో ఫస్ట్ డివిజన్ :—
41 : ఎస్. ఎస్. రామచంద్రమూర్తి.
50 : టి. వి. ఎల్. నరసింహమూర్తి
43: కె. బి. ఆర్. ప్రసాదరావు (ఫస్ట్ డివిజన్.)

ఎం ఇ. ii(ఎలెక్ట్రికల్)ii సెమిస్టర్ (పవర్ సిస్టమ్స్ ఇంజనీరింగ్)

45 : బి. సుబ్రహ్మణ్యం(డిస్టింక్షన్‌తో ఫస్టు డివిజన్)

ఎం. ఇ. ii (ఇ.సి.ఇ.) ii సెమిస్టర్ (కంట్రోల్ ఇంజనీరింగ్)

51: ఎస్. ఎల్. నారాయణరావు (ఫస్ట్ డివిజన్)

ఎం. ఇ. ii (ఇ.సి.ఇ.) ii సెమిస్టర్ ఎలక్ట్రానిక్‌డివైజ్ అండ్‌సర్క్యూట్)

53: బి. స్వామోదేవి (ఫస్టుడివిజన్)

ఎం. టెక్ iv (మెకానికల్) డిజైన్ అండ్ (ప్రొడక్షన్ ఇంజనీరింగ్

ఫస్టు డివిజన్.
1: పి. వెంకట్రా యుడు.
2: వి. సిద్దప్ప.
3: పి. సూర్యప్రకాశరావు.
4: అరుణ్‌కుమార్ ఆచారి
10: జె. టి. వెంకటరత్నం

ఎం.టెక్ ii (సివిల్) ii సెమిస్టర్ (ట్రాన్స్‌పోర్టేషన్ ఇం నీరింగ్

డిస్టింక్షన్ ఫస్ట్ డివిజన్
22: టి. సత్యనారాయణారెడ్డి
25: వై. శ్రీహరి
26: రమాకాంత్ రూ

ఫస్ డివిజన్
23: పి. శ్రీరామచంద్ర
24: కె. కె. పిల్లిరెడ్డి

ఎం. టెక్ ii (కెమికల్ ప్లాన్, ఇంజనీరింగ్) ii సెమిస్టర్ డిసింక్షన్‌తో ఫస్ట్ డివిజన్
66: జి. ఎస్. సాయివాడ్
67 : పదాపుడుబోద్ధ
68: డి. పాండు రంగారెడ్డి.
69 : ఎ. పాతయ్య (ఫస్టు డివిజన్)

ఎం. ఇ. ii (మెకానికల్) ii సెమిస్టర్ (రూరల్ పవర్ ఇంజనీరింగ్)

31: జి. శంకరరావు (డిస్టింక్షన్‌తో ఫస్టు డివిజన్)

ఫస్టు డివిజన్
28 : జి. వి. యుగంధర్.
29 : గాజుల శ్రీహరిరావు.
30 : ఎ. రవీంద్రప్రసాద్.

ఎం. ఇ. i (మెకానికల్) i సెమిస్టర్ అక్టోబరు, నవంబరు 1970 (ప్రొడక్షన్ ఇంజనీరింగ్)

స్పాసైనవారు: 34 35 36
ఫెయిల్ అయిన వారు: 43.

ఎం. టెక్ i సెమిస్టర్ (ప్లాంట్ డిజైన్) (న్యూ)

స్పాసైనవారు: 4.

ఎం. టెక్ i సెమిస్టర్ (ప్లాంట్ డిజైన్) (పాత)

స్పాసైనవారు: 5
కంప్లీట్ చేసినవారు: 6 7.

ఎం. టెక్ i సెమిస్టర్ (ట్రాన్స్‌ఫర్ ఫ్రాసెస్

స్పాసైనవారు : 9

ఎం. టెక్ i సెమిస్టర్ సెరమిక్ టెక్నాలజీ

స్పాసైనవారు: 12 13 14

ఎం.టెక్ i సెమిస్టర్ (టెక్నాలజీ ఆఫ్ ఫర్నేసెస్ అండ్ రిఫ్రాక్టరీస్)

స్పాసైనవారు : 15 17

ఎం. టెక్ i సెమిస్టర్ (జనరల్ ఆయిల్ అండ్ ఫ్యా టెక్నాలజీ)

కంప్లీట్ చేసినవారు : 20

ఎం. టెక్ i సెమిస్టర్ (కెమికల్ ప్లాంట్ ఇంజనీరింగ్)

(సెంటర్ :— రీజనల్ ఇంజనీరింగ్‌కాలేజీ, వరంగల్.)

స్పాసైనవారు : 1 2 4 6 7 8 9
3వ నెంబరు ఫలితం నిలిపి వేయబడినది.

—:o:—

కాకినాడలో కళ్లకలక వ్యాధి

కాకినాడ, జూన్ 8: కళ్లకలక కాకినాడలో అంటువ్యాధిగా గత 15 రోజులుగా వ్యాపిస్తోంది. (ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రోజుకు సాధారణంగా 30 నుంచి 40 మంది ఔట్ పేషంట్ విభాగానికి వస్తున్నారు. మరి కొంత మంది (ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధి పరిశోధన పరిశీలనలు ఆసుపత్రిలో లేనందున పరిశోధన జరిపే వీలు లేకున్నదని ఆసుపత్రి అధికారి ఒకరు అన్నారు. ఈ వ్యాధి నివారణకు వారం నుంచి పది రోజుల పాటు సెంటిబయాటిక్స్ వాడవలసి ఉన్నదని, అయితే యీ వ్యాధివల్ల దృష్టికి ఎటువంటి ముప్పు లేదని ఆయన అన్నారు.

—:o:—

నెల్లూరు పరిషత్ అధ్యక్షుని వితరణ

ఎన్. జి. వోలకు తోడ్పాటు

నెల్లూరు, జూన్ 8 : 56 రోజులు సమ్మె సాగించి ముఖ్యమంత్రి పదవిని నేరుకు సమ్మెను విరమించిన స్వీకరించిన నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి పరిషత్ సిబ్బంది సమావేశంలో అభివందించారు. తమవంటివారు ఉద్యోగుల సాధక బాధకాలను ముఖ్యమంత్రి దృష్టికి తేవడం జరుగుతుందన్నారు.

సమ్మెవల్ల యిబ్బందికి గురయిన కుటుంబాల వారికి తమ సానుభూతిని తెలియజేశారు. మరింతగా యిబ్బందికి గురయిన కుటుంబాలకు తోడ్పాటు కోసం తమ ఒక సంవత్సరపు గౌరవ వేతనం ఆరువేల రూపాయలను యిస్తున్నట్లు ప్రకటించారు. సమ్మెకాలంలో నిలిచి పోయిన పనిని త్వరగా పూర్తిగావించవలసిందిగా కోరారు.

పరిషత్ అధ్యక్షుని వితరణను ఎన్. జి. ఒ. సంఘంవారు స్వాగతించారు. మిగిలి ఉన్న పనిని త్వరితంగా తమలుపుతామని వారు చెప్పారు. (ప్రెస్ వి)

—:o:—

తాడేపల్లిగూడెం బియ్యం మిల్లులో అగ్ని ప్రమాదం

హైదరాబాద్, జూన్ 8 : పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఒక బియ్యం మిలులో గత శనివారం అగ్నిప్రమాదం సంభవించిన కారణంగా రెండు లక్షల రూపాయల నిలువచేసిన అన్ని వస్తువులు సంభవించినవని నేడు పౌరుడు (ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారమని తెలుస్తున్నది.

ఈ అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం ఏమి జరుగలేదని బియ్యం, ధాన్యం, గోనె సంచులు అగులబడినాయని పోలీసులు కేసు నమోదుచేసి ప్రమాద కారణాలకోసం దర్యాప్తు ప్రారంభించారని ఈ సమాచారం చెప్పడం ఏంది.

—:o:—

డా. టి. లక్ష్మీనారాయణ మృతి

హైదరాబాద్, జూన్ 8 : పరంగల్లు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. లక్ష్మీనారాయణ (75) అనారోగ్యం కారణంగా సాయంత్రం సికింద్రాబాద్‌లో మరణించారు.

1952 లో ఉస్మానియా మెడికల్ కాలేజీ వైద్య శాఖ డైరెక్టర్‌గా ఆయన పదవీ విరమణ చేశారు. తరువాత (పరిశోధకులుగా పనిచేశారు. (ప్రపంచ ఆరోగ్య సంస్థవారు వీరిని వైద్య నిపుణుడుగా నియమించారు. వీరి సేవలు ఎనలేనివని ఆయన సన్నిహితులు గా పని చేశారు.

దినఫలం

నూతన వ్యవహారాలు: జూన్ 9 బుధవారం— తిథి మంచిది. సాయంత్రం గం 4.24 వరకు నక్షత్రం మంచిది. కాదు. తరువాత మంచిది. 10 గురువారం— తిథిమంచిది. సాయంత్రం గం 4.24 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

(ప్రయాణాలకు: జూన్ 9 బుధవారం— తిథి మంచిది. సాయంత్రం గం 4.24 వరకు నక్షత్రం సామాన్యం (ద్వాంర్థయోగం మంచిది. ంచారు.) తరువాత మంచిది. (ధ్వజయోగం మంచిది.) 10 గురువారం— తిథి మంచిది. సాయంత్రం గం 4.28 వరకు నక్షత్రం మంచిది. (ధూమ్రయోగం మంచిదికాదు) తరువాతమంచిదికాదు. (ద్వాత్రియోగం మంచిది.

(పర్జ్యమును,దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: జూన్ 9— గ్రహబలం అనుకూలంగా ఉంది. వస్త్ర వ్యాపారాల్లో యిదివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. మీ ఆలోచనలు (ప్రయోజనకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సాహిత్య కారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

9.6.71 బుధవారం

శక సంవత్సరం 1893 జ్యేష్ఠ మాసం 18

మేషం

కొత్త వ్యవహారాల్లో (ప్రయోజనమాశి (ప్రయోజనం మరొకరికి కావచ్చును. సామాన్యంగా కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. భరణి నక

హోమ్మియోపతి

తెలుగు, ఇంగ్లీషు, అరబ్బు, కన్నడము భాషలలో హోమ్మియోపతి యందు సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ చక్కగా వివరముగా యిస్తుఱడును. ఇండియాలో ఉత్తమమైనది. ప్రిస్క్రిప్షన్కు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, స్ట్రింగర్ వీధి, మద్రాసు—1.

మిషనరీ అమ్మకము

స్టాకుమండి నిర్దేశముగా మన్నితమైన తేదీలు 23-6 నుండి 30—పవర్ ప్రెస్సులు 2 నుండి 200 టన్నులు, సేవర్లు, సెంటర్ డ్రైయర్లు, సింగిల్ డికల్ డ్రైయర్లు, కాస్టర్ ప్లాండర్ ఎక్సెలెన్ట్ తక్కువ, రబ్బరు మెషినరీ, గ్రేడ్ చెక్కులు, స్క్రీన్ ప్రెసెస్, పేపర్ కంప్రెస్, పుడ్ పాకింగ్ & ప్రింటింగ్ మెషినులు, లభించును, ఇన్నియు సెక్యూరిటీ తీసుకుండా వాయిదాలవద్దతిపై లభించును. వివరములకు: Hindustan Machine Craft. D/1, Unity Building, J. O. Road, Bangalore—2.

ప్రకటన

నేను గిద్దలూరులోపనిచేయుచున్నగిద్దలూరు తాలూకా, చెరువు (గ్రామంపోస్ట్) నివాసులైన డి. పుల్లారెడ్డి కుమారుడైన అంజయ్య యొక్క టి.వి.ఎస్.ఎక్స్.ఎల్ నం. 9850/66 స్కూటర్ పోగొట్టుకుంటిని. ఎవరయినను తీసుకువచ్చి అప్పజెప్పిన తగినబహుమానం బహుమతి ఇవ్వగలవాడను.

Rev Fr M Anbanaiah
ఒంగోలు పట్టణము, Via కొప్పోలు పోస్టులు జిల్లా

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

ప్రీ—యూనివర్శిటీ ప్రాక్టికల్ పరీక్షలు నవంబరు మాసంలో కాలేజీలవద్ద తేదీ 15.6.71 వ ప్రారంభించబడవచ్చునని యిందువెంట తెలియ చేయబడ్డదనది. సర్టిఫికేట్ తేదీలకు ఆయా సెంటర్లకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు సంప్రదించవలెను.

(ఉత్తరవుతో)

[సం] ఎం. సుబ్బరాయుడు
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్
యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి. 5—6—71.

మిషనరీ అమ్మకము

స్టాకుమండి నిర్దేశముగా మన్నితమైన తేదీలు 23-6 నుండి 30—పవర్ ప్రెస్సులు 2 నుండి 200 టన్నులు, సేవర్లు, సెంటర్ డ్రైయర్లు, సింగిల్ డికల్ డ్రైయర్లు, కాస్టర్ ప్లాండర్ ఎక్సెలెన్ట్ తక్కువ, రబ్బరు మెషినరీ, గ్రేడ్ చెక్కులు, స్క్రీన్ ప్రెసెస్, పేపర్ కంప్రెస్, పుడ్ పాకింగ్ & ప్రింటింగ్ మెషినులు, లభించును, ఇన్నియు సెక్యూరిటీ తీసుకుండా వాయిదాలవద్దతిపై లభించును. వివరములకు: Hindustan Machine Craft. D/1, Unity Building, J. O. Road, Bangalore—2.

వారానికి 10 టన్నుల చొప్పున కలరా మందు

భారత్‌కు ప్రపంచ ఆరోగ్యసంస్థ సరఫరా

జెనీవా, జూన్ 8 : తూర్పు బెంగాల్‌నుంచి భారత పశ్చిమ రాష్ట్రాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సంవత్సరాలు విమానాలలో అత్యవసర ప్రాతిపదికపై సరఫరా చేస్తున్నది.

శరణార్థుల శిబిరాలలో కలరా వ్యాపించి నెలాది పరిణమిస్తున్నాయి. రోజుకు 50 నుండి 60 వరకు మరణిస్తున్నట్లు అంచనా వేయబడింది.

నేటి జెనీవా నుండి రెండువేల టన్నుల కలరా నిరోధక మందుతో ఒక విమానం భారత్‌కు బయలుదేరింది.

రాబోవు పదివారాల వరకు వారానికి 40 టన్నుల చొప్పున మందులు సరఫరా చేయబడతాయి. వీటి రవాణాకు భారత్‌కు చెందిన విమానాలే గాక అమెరికా, బ్రిటన్‌ల విమానాలు కూడా వినియోగించబడుతున్నవి.

పశ్చిమ బెంగాల్‌లో శరణార్థుల శిబిరాలలో పదివేల మందికి కలరా వ్యాధి సోకింది. జూన్ 1 నుండి ఇప్పటివరకు 5 వేల మంది మరణించారు.

కలరా వ్యాధి పశ్చిమ బెంగాల్ సరిహద్దులు దాటి వ్యాపించి కలకత్తా నగరానికి చేరుకున్నది.

జపాన్ సహాయం

భారతదేశ శరణార్థులకు 30 లక్షల డాలర్ల సహాయం చేయాలని జపాన్ ప్రభుత్వం నిన్న రాత్రి నిర్ణయించింది. ఈ డబ్బుతో భారత్ జపాన్ నుంచి బియ్యం దిగుమతి చేసుకుంటుంది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని జపాన్ ప్రభుత్వం ఈ సహాయం చేస్తున్నది.

బంగ్లా శరణార్థులకు సహాయం చేయాలని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేస్తూ పంపిన లేఖను ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ పరిశీలిస్తున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ నిన్న మనిలాలో ప్రకటించింది.

55 లక్షల మంది శరణార్థులు

కలకత్తా, జూన్ 8: మరి పదిహేను రోజులలో తూర్పుబెంగాల్‌నుంచి వచ్చిన శరణార్థుల సంఖ్య 55 లక్షలకు చేరగలదని పశ్చిమ బెంగాల్ అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌కు ఇంత వరకు 42 లక్షల మంది శరణార్థులు వచ్చారని, రోజుకు 60 వేల మంది చొప్పున సరిహద్దులు దాటి తమ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నారని ఆయన తెలిపారు.

శరణార్థుల పేరుతో సంఘ వ్యతిరేకశక్తులు రాకుండా నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఇతర రాష్ట్రాల నుంచి తగు పోలీసు దళాలను పంపాలని కోరింది.

తూర్పు బెంగాల్ సమస్యపై గ్రోమికో. స్వరణ్‌సింగ్ చర్చలు

మాస్కో, జూన్ 8 : భారత విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోతో రెండు గంటల పేపు సమావేశం జరిపారు.

శ్రీ స్వరణ్‌సింగ్ గౌరవార్థం సోవియట్ విదేశాంగ కార్యాలయం చేసిన విందులనంతరం, ఉభయదేశాల విదేశాంగ మంత్రులు సమావేశం జరిపారు.

భారత ఉపఖండం సమస్యలను గురించి, తూర్పు బెంగాల్‌లో పరిణామాలను, వాటివలన ఉప ఖండంలో శాంతి, సుస్థిరతలకు కలిగే ప్రమాదాన్ని గురించి వీరుభయులూ చర్చించారు.

ఈ చర్చలలో శ్రీ గ్రోమికోకు ఉపవిదేశాంగ మంత్రి శ్రీ నికొలాయ్ ఫెర్యుబిన్, శ్రీ స్వరణ్‌సింగ్‌కు భారత రాయబారి శ్రీ పి. పి. ధర్ సహకరించారు.

శ్రీ గ్రోమికో శ్రీ స్వరణ్‌సింగ్ గౌరవార్థం విందు ప్రారంభించినపుడు మీరు ఇక్కడకు వచ్చిన ప్రయోజనం నెరవేర గలదనడంలో ఎలాంటి సందేహంలేదని శ్రీ స్వరణ్‌సింగ్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు.

భారత్ మంత్రులు జరిపే పర్యటనలు భారత సోవియట్ మైత్రిని పటిష్టం చేయడానికి దోహదం చేస్తున్నవని, ఈ పర్యటన కూడా అందుకు తోడ్పడ గలదనడంలో సందేహం లేదని శ్రీ గ్రోమికో అన్నారు. త్వరలో రష్యా భారత రాయబారి పదవిని విరమించుకొనబోవున్న శ్రీధర్ సేవలను కూడా ఆయన ప్రశంసించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ భారత్ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సోవియట్ యూనియన్ ప్రదర్శిస్తున్న అవగాహనకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రపంచశాంతి, శాంతియుత సహజీవన సాధనలో భారత సోవియట్ మైత్రికి గల ప్రధానపాత్రను గురించి ప్రస్తావించారు.

ఈ చర్చలలో ఒకరి అభిప్రాయాలు మరొకరు పూర్తిగా అవగాహన చేసుకొనడం జరిగిందని అధికారులు అన్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ నేడు పాలస్ బయలుదేరి వెళ్లడానికి ముందు సోవియట్ ప్రధాని కాసిగిన్‌ను, ఇతర నాయకులను కలుసుకుంటారు.

బోటు ప్రమాదంలో 15 మంది మృతి

బొంబాయి, జూన్ 8 : గత శుక్రవారం మహారాష్ట్ర కోస్తాలో కొంకణితీరానికి దూరంగా సముద్రంలో ఒకబోటు తిరుగుపడిపోయి కనీసం 15 మంది మరణించినట్లు నిన్న ఇక్కడకు అందిన తాజా అధికార వార్తలద్వారా తెలుస్తున్నది. బోటు నడిపేవారు మరికొందరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకొనగలిగారు. ఆ బోటులో ప్రయాణించడానికి అనుమతించబడిన వ్యక్తుల కంటె అయిదురెట్లు ఎక్కువమందిని ఎక్కించుకొనడం జరిగినట్లు తెలియవచ్చింది.

పెనుగాలి వీచినప్పుడు ప్రయాణికులు భయభ్రాంతులై అటు ఇటు పరుగెత్తగా బోటు తల్కిందులైనట్లు తెలియ వచ్చింది.



హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యం వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానం చిమ్ములను పరిశుభ్రంగా ఉంచుతుంది... ఆరోగ్యవంతమైన తాజా భావన కలిగిస్తుంది. లైఫ్‌బాయ్ తో జీవితం ఆరోగ్య వంతం. గుర్తుంచుకోండి...

లైఫ్‌బాయ్
మురికిలో గల సూక్ష్మ క్రిములను కడిగివేస్తుంది

లింటాస్ 5-4. 0-1



మీ కలను నిజము చేసుకోండి!
బ్యాంక్ ఆఫ్ బరోడా
రికరింగ్ డెపాజిట్ అకౌంటును ప్రారంభించండి

పేజర్ వంకా, రేడియో, సైకిలు వంటి వాటిని కొనుక్కోవాలని కలలు కంటున్నారా? బ్యాంక్ ఆఫ్ బరోడా రికరింగ్ డెపాజిట్ అకౌంటును ప్రారంభించి మీరు ఏది కావాలనుకొన్నా కొనుక్కోగలరు. మీరు నెలసరి యింత అని చిన్న మొత్తములను నెలనెలా నింప చేసుకొంటారు. దానిమీద మేము మంచి వడ్డీ యిస్తాము. త్వరలోనే మీరు కావాలనుకొన్న దానిని కొనుక్కొనుటకు తగినంత డబ్బు ఉంటుంది!

వివరములకు అడగుడి

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఇండియా ఆఫీస్, మాండ్వి, బరోడా
550 పైగా బ్రాంచీలతో భారతదేశములో అగ్రశ్రేణి వాణిజ్య బ్యాంకులలో ఒక తొలిది.
ఇంకా: యు.కె., తూర్పు ఆఫ్రికా, మారిషస్, ఫిజీ ద్వీపములు మరియు గియానాలలో బ్రాంచీలు కలవు.

Shilpi-BOB-6/71 తెలు

చారు చంచల
సౌందర్య
శోభకు
ఖటావ్
వాయిల్స్

ప్రిన్సెస్
మంగళ్ ముహూరత్
కుడుం
పీటికి డిజైన
బ్లౌజు ముక్కలు
"కాశ్మీరా"

అన్ని స్టోర్స్ వద్ద లభించును.

ది ఖటావ్ మిల్స్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: ఖట్మీ బిల్డింగ్,
బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.
మిల్స్: హిన్స్ రోడ్, బయివల్లా, బొంబాయి-27.

KMS-5/PREM ASSOCIATES TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

టెండరు నోటీసు నెం. 1 D3/71-72 తేది 21-5-71

(1) సీలువేసిన టెండర్లు రిజిస్టరు అయిన సివిల్ కంట్రాక్టర్ల వద్ద నుండి ఈ క్రింది తెలుపబడిన పనులకు లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై రహదారులు మరియు భవనముల శాఖ, కాకినాడ సర్కిల్, కాకినాడ, సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసునందు ఈ క్రింది తెలుపబడిన తారీఖులలో మధ్యాహ్నము 3 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదే రోజు మధ్యాహ్నము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్ర.నెం.	పని పేరు	వ్రదువు ధరావత్తు సొమ్ము	పరావత్తుసొమ్ము ఎవరి భాతాకు జమకట్టవలసినది	టెండర్ షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	పనిపూర్తి చేయుకాలం	టెండరు తీసుకొను తేది	టెండరుషెడ్యూళ్ళ కొరకు అప్లికేషనులు పెట్టుకొనుటకు తేది	టెండరుషెడ్యూళ్ళ ఇవ్వుటకు గడువు తేది	వనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు.
1.	కాకినాడ టవునులో నాన్ గెజిటెడ్ పోలీసు సిబ్బందికి వసతి గృహములు నిర్మాణము—	రూ. 14500	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ &బి కాకినాడ.	రూ. 103	18 మాసములు	30—6—71	21—6—71	22—6—71 నుండి 29-6—71	ఒకటి, రెండు మూడు అంతస్తులు
2.	నర్సాపురంవద్ద (కాకినాడ) నాన్ గెజిటెడ్ పోలీసు సిబ్బందికివసతి గృహములు నిర్మాణము.	రూ. 4800	—డిటో—	రూ. 103	12 మాసములు	"	"	"	—డిటో—
3.	విశాఖపట్టణములో నాన్ గెజిటెడ్ పోలీసు సిబ్బందికి వసతి గృహములు నిర్మాణము.	రూ. 13000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ బి స్పెషల్ బిల్డింగ్స్ డివిజన్ విశాఖపట్నం	రూ. 103	18 మాసములు	"	"	"	—డిటో—
	పాడేరులోతూగెడ్డ రోడ్డు మైలు 25/6లో లోతుగెడ పైవంతెన కట్టుటకు (సూపర్ స్ట్రక్చర్)	రూ. 3000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ బి, పాడేరు	రూ. 51—50	9 మాసములు	"	"	"	—డిటో—

(2) టెండరు ఫారములు కొరకు దరఖాస్తులను సూపరింటెండెంట్ ఇంజనీర్ సి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి కాకినాడ సర్కిలు, కాకినాడవారి టెండరు షెడ్యూలు ఖరీదు రు. డబ్ల్యు. డి. III అదర్ రెమిటెన్సు పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) వారి ఎక్కౌంటుకు చెల్లించిన చలానాలో బతవరచి పైన తెలిపిన తారీఖుల లోపున సంపాదించు

3. టెండరు ఫారములు పోస్టు ద్వారా పంపబడవు.

(సం.) సంతోష్ బాబ్జామొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి)
కాకినాడ సర్కిల్, కాకినాడ. తూ. గో. జిల్లా.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226

జూన్ 11 పిడుగుడు

ఉదయం ఆటతో ప్రారంభం

పి.ఎస్.ఆర్.పిక్చర్స్ వారి

నిర్మాత: పింజల నాగేశ్వరరావు, దర్శకత్వం: కె.ఎస్.ఆర్.దాస్

రచన: కృష్ణమోహన్ * సంగీతం: సత్యం * కెమేరా: దేవరాజ్

ఈదిగువ కేంద్రాలలో

విజయవాడ.....శేషమహల్
గుంటూరు...లక్ష్మీపిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం.. పరమేశ్వరిపిక్చర్ ప్యాలెస్
నెల్లూరు....న్యూటాకీపిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి....మినర్వాటాకీస్
కాకినాడ.....వెంకటేశ్వరటాకీస్
విజయనగరం...వెంకటేశ్వరటాకీస్
భీమవరం.....మారుతిటాకీస్
మచిలీపట్నం.....నవకళా
ఏలూరు.....కేసరిపిక్చర్ ప్యాలెస్
తెనాలి.....సత్యనారాయణటాకీస్
గుడివాడ.....శ్రీనివాసనిలయం
తణుకు.....వీరనారాయణటాకీస్
అనకాపల్లి.....పరమేశ్వరి ప్యాలెస్
ఒంగోలు.....జయలక్ష్మీటాకీస్
కర్నూలు.....పెద్దపేట
నంద్యాల.....శేషమహల్
కడప.....రమేష్
అనంతపూర్.....రఘువీర్
తిరుపతి.....జ్యోతి
మదనపల్లి.....జ్యోతి
హైదరాబాద్...కమల్, రీగల్ & ప్రభాత్
సికింద్రాబాద్.....రాజేశ్వరి
వరంగల్.....సరోజ
ఖమ్మం.....సుందర్

ఆంధ్ర: శ్రీఫిల్మ్స్ రిలీజ్

హక్కుదారు:
ఆంధ్ర: రవీంద్ర ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ
కేడెడ్: శ్రీగౌరీ పిక్చర్స్, గుంతకల్లు
చిత్తూరు: శ్రీవెంకటరమణ పిక్చర్స్, తిరుపతి
మైసూరు: శ్రీబాలాజీ ఎంటర్‌ప్రైజెస్
నైజాం: పద్మా పిక్చర్స్

నీటి వనరుల అన్వేషణకు సమైక్య కేంద్ర సంస్థ

త్వరలో ఏర్పాటు కాగలదని కేంద్ర వ్యవసాయ సహాయమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 8 : దేశంలో నీటి వనరులను అన్వేషించే నిమిత్తం ఒక సమైక్య కేంద్ర సంస్థ త్వరలో ఏర్పాటు కాగలదని భావించబడుతున్నది.

కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ సింగ్ విన్న విలేకరులతో మాట్లాడుతూ, ఈ సంస్థను నెలకొల్పటం, నాల్గవ ప్రణాళికలో నీటివనరుల అభివృద్ధికి రు.1650 కోట్ల పెద్ద మొత్తం కేటాయించిన దృష్ట్యా అవసరమైన నిపుణులను సిద్ధం చేసేందుకు చాలా అవసరం అని పేర్కొన్నారు.

ఈ అధికమైన పెట్టుబడి ఫలప్రదంగా వినియోగించుకోవటకు, భూమి ఉపరితల జలవనరులకు సంబంధించి వ్యవహరించే సంస్థలను కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా నవీకరించి చేయవలసి ఉంటుంది, ఇది అవసరం అని ప్రొఫెసర్ సింగ్ పేర్కొన్నారు.

ప్రస్తుతం కేంద్రం స్థాయిలో యీ నీటి (గ్రౌండ్ వాటర్) వనరుల అన్వేషణ కార్యక్రమాన్ని, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు నిర్వహిస్తున్నది.

ఒకే సంస్థను ఇందు నిమిత్తం ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు చేపడగినంతగా ముందుకు సాగించారని మంత్రి తెలియచేశారు.

మంత్రివర్గ సచివాలయం క్రింది శాస్త్ర విజ్ఞాన సాంకేతిక విషయాల సంఘం యీ ప్రతిపాదన పరిశీలిస్తున్నది. నిర్ణయం త్వరలో జరుగుతుంది.

ప్రణాళికలో కేటాయించిన రు. 1650 కోట్ల పెట్టుబడిలోను, ప్రణాళికా పెట్టుబడి రు 300 కోట్లు రైతులు స్వయంగా సమకూర్చుకోవలసిన రు 300 కోట్లు, గ్రామీణ విద్యుదీకరణ క్రింద రు 400 కోట్లు, ఆర్థిక సహాయ సంస్థలు, బ్యాంకులు మొదలైన వాటి ద్వారా రు 650 కోట్లు చేరి ఉన్నవని తెలియచేయబడింది.

ఆకాశవాణి

గురువారం, జూన్ 10

హైదరాబాద్.ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 వాద్యగోష్ఠి 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాటం 7.45 సంకీర్తనం 8.30 విజయవాడవలె.

మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నేతి శ్రీరామశర్మ: గాత్రం 1.40 చిత్రసీమ

సా. 5.30 శంకరరావు: సితార్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 బాలవిహార్ 7.30 రాగానుభవం 8.00 ప్రసంగం 8.30 మీరు కోరిన పాటలు 9.15 తాళవాద్యకచేరి 9.30 అ. భా. రూపక కార్యక్రమము 10.00 నేతి శ్రీరామశర్మ: గాత్రం 10.35 జనగణమన.

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.30 నుండి రా. 10.35 వరకు

హైదరాబాద్ బి

217.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 శంకరరావు: సితార్ 7.15 యువవాణి

మ. 2.00 శంకరరావు సితార్ 2.50 సుగంధసంగీత్

సా. 5.30 యువవాణి 8.15 రామ్ ప్రభర్ 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృతి పాటం 7.45 సుబ్బ సంగీత్ 8.10 వాద్యస్వరం

విశాఖపట్నం 322.6 మీ
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 12.00 నుండి 2.00 వరకు

సా. 11.45 చిత్రతరంగిణి 12.00 మనకొండ మురళీదేవి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వాద్యస్వరం 1.40 పురాణపండలు 2.01 మనకొండ మురళీదేవి

సా. 5.30 హైదరాబాద్ నుండి 5.55 స్థానిక ప్రసారము 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామలక్ష్మి 6.45 చిత్రతరంగిణి 7.15 పంచదేవులు 7.45 యువభారతి 9.15 లలితసంగీతం 9.30 అ. భా. రూపక కార్యక్రమము 10.00 చిట్టిబాబు: హిందీ 10.25 జనగణమన.

మద్రాసు.ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 7.00 సంగీత స్వరం 7.30 పదాలిక 8.45 చిత్రగానం 9.15 గీతమంజరి

సా. 12.00 నుండి 2 బాలసుబ్రహ్మణ్యం 12.35 వి. లక్ష్మి సుబ్రహ్మణ్యం 1.00 నుండి 2 బాలసుబ్రహ్మణ్యం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 వాద్యసంగీతం 3.00 ఎం. కె. సంజీవిరావు

సా. 5.00 ఆర్. రేణుకా 6.30 నాదనీరాజనం 6.45 చిత్రగానం 8.00 గాత్ర 10.00 చిత్రగానం 10.35 ఎం. కె. సంజీవిరావు 11.00 జనగణమన.

సమీక్ష కేంద్ర సంస్థ

త్వరలో ఏర్పాటు కాగలదని కేంద్ర వ్యవసాయ సహాయమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 8 : దేశంలో నీటి వనరులను అన్వేషించే నిమిత్తం ఒక సమైక్య కేంద్ర సంస్థ త్వరలో ఏర్పాటు కాగలదని భావించబడుతున్నది.

కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ సింగ్ విన్న విలేకరులతో మాట్లాడుతూ, ఈ సంస్థను నెలకొల్పటం, నాల్గవ ప్రణాళికలో నీటివనరుల అభివృద్ధికి రు.1650 కోట్ల పెద్ద మొత్తం కేటాయించిన దృష్ట్యా అవసరమైన నిపుణులను సిద్ధం చేసేందుకు చాలా అవసరం అని పేర్కొన్నారు.

ఈ అధికమైన పెట్టుబడి ఫలప్రదంగా వినియోగించుకోవటకు, భూమి ఉపరితల జలవనరులకు సంబంధించి వ్యవహరించే సంస్థలను కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా నవీకరించి చేయవలసి ఉంటుంది, ఇది అవసరం అని ప్రొఫెసర్ సింగ్ పేర్కొన్నారు.

ప్రస్తుతం కేంద్రం స్థాయిలో యీ నీటి (గ్రౌండ్ వాటర్) వనరుల అన్వేషణ కార్యక్రమాన్ని, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు నిర్వహిస్తున్నది.

ఒకే సంస్థను ఇందు నిమిత్తం ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు చేపడగినంతగా ముందుకు సాగించారని మంత్రి తెలియచేశారు.

మంత్రివర్గ సచివాలయం క్రింది శాస్త్ర విజ్ఞాన సాంకేతిక విషయాల సంఘం యీ ప్రతిపాదన పరిశీలిస్తున్నది. నిర్ణయం త్వరలో జరుగుతుంది.

ప్రణాళికలో కేటాయించిన రు. 1650 కోట్ల పెట్టుబడిలోను, ప్రణాళికా పెట్టుబడి రు 300 కోట్లు రైతులు స్వయంగా సమకూర్చుకోవలసిన రు 300 కోట్లు, గ్రామీణ విద్యుదీకరణ క్రింద రు 400 కోట్లు, ఆర్థిక సహాయ సంస్థలు, బ్యాంకులు మొదలైన వాటి ద్వారా రు 650 కోట్లు చేరి ఉన్నవని తెలియచేయబడింది.

ధరలపై కొత్త పన్నుల ప్రభావం: లోక్‌సభ సభ్యుల ఆందోళన

దారిద్ర్యంపై దీర్ఘకాలిక పోరాటానికి అనువుగా బడ్జెట్ ప్రతిపాదనలు: మంత్రి గనేష్ సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 8: అంతర్రాష్ట్రయోగించే సమ్మువుంపై కొత్త పన్నులవల్ల ధరలపై కలిగే ప్రభావం లోక్‌సభలోని చాలా మంది సభ్యులను యిప్పటికీ ఆందోళన పరుస్తున్నట్లున్నది లోక్‌సభలో సాధారణబడ్జెట్‌పై జరిగిన చర్చ సరళివల్ల తెలుస్తున్నది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమై నిన్నటికి నాల్గవ రోజు.

పెట్రోలుమంచి పెట్రోలోవరకు కొన్ని వస్తువులపై ఈ కొత్త పన్నులను ఉపసంహరించాలని చెప్పిన మంది సభ్యులు కోరగా, ధరల స్థిరీకరణ జరగనందువల్ల అట్టి ప్రయోజనాలనే భంగం చేసే అర్థికమంత్రి పన్నులకు ఒక ప్రత్యామ్నాయం సూచించాలని శ్రీ కె. బాలదండాయుధం ప్రతిపాదించారు.

విదేశాలకు చెల్లించవలసిన అప్పులను అయిదు సంవత్సరాలపాటు వాయిదా వేసి, నిధులను ప్రభుత్వ పెట్టుబడి సంస్థలకు మళ్లించి కొన్ని రకాల నోట్ల చెలామణిని కనుక రద్దు చేసివుంటే బడ్జెట్ లోటును పూడ్చడానికి చాలిన వనరులు లభ్యమై వుండేవని ఆయన అన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనను సోషలిస్టు గీటురాయితో పరీక్షించడం విషయంలో మిత్రపక్షాల సభ్యులు అతివాద పక్షాల సభ్యులు ఒకరితో ఒకరు పోటీ పడగా, బడ్జెట్‌లోని మూడు అసాధారణ అంశాలపట్ల అనాగత ఏడాదిలో దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహించబడిన అసాధారణమైన తీరు, రాబడి, ఖర్చు పట్ల చూపబడిన విచక్షణ, అంతగా సంపన్నులు కాని వారిపై ప్రత్యక్ష పరోక్ష పన్నుల భారం మొదటి సారిగా పడకపోవడం పట్ల— కూడా సభ్యులు దృష్టి సారించాలని కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పరేంద్రకుమార్ సాల్వే కోరారు.

ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గనేష్ మధ్యాహ్నం చర్చలో జోక్యం చేసుకుంటూ బడ్జెట్ ప్రతిపాదనల కొద్దిపాటి లక్ష్యాలను తిరిగి నిర్వచించారు.

ఈ ప్రతిపాదనలు దారిద్ర్యం, నిరుద్యోగాల పై సుదీర్ఘ కాలం జరిగే పోరాటంలో ప్రభుత్వం సక్రమ మార్గంలో గైకొన్న ఒక చర్య అని ఆయన అన్నారు. సమాజాన్ని అర్థిక వ్యవస్థను మార్చడానికి ఒక సాహసోపేతమైన ప్రయత్నాన్ని కూడా అవి సూచిస్తున్నవని ఆయన తెలిపారు.

పెద్దఎత్తున వనరుల సమీకరణ జరగక పోతే దేశ లక్ష్యాలు సాధ్యం కాదని, అందువల్ల పన్నుల ప్రతిపాదనను విస్తరించవలసిన ఆవశ్యకతను సభ్యులు గుర్తించాలని ఆయన అన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నవి కాదన్న ఆరోపణకు సమాధానమిస్తూ ప్రణాళికా పెట్టుబడి పెంపుదల గ్రామాలు, పట్టణాలలో ఉద్యోగావకాశాలకు విధుల సమకూర్పు కారణంగా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందగలదని ఆయన చెప్పారు.

—o:o—

పాండిచ్చేరికి స్వేచ్ఛగా ఉరత మద్యం ఎగుమతి

జులై 1 నుండి అనుమతి

పాండిచ్చేరి, జూన్ 8 : పాండిచ్చేరిలోకి భారత్‌లో తయారయిన మద్యాన్ని దిగుమతి చేసుకొనరాదన్న నిషేధాన్ని జులై 1వ తేదీనుండి రద్దు చేయాలని డి. ఎం. కె., సి. పి. ఐ. ల మిశ్రమ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని నిన్న విలేకరులకు ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్‌యూరికార్ తెలియజేశారు.

ప్రస్తుత సంవత్సరానికి 37000 పెట్టెల భారత మద్యాన్ని మాత్రమే ఈ కేంద్రపాలిత ప్రాంతంలో దిగుమతికి అనుమతి ఇస్తున్నారు.

హోటల్ ఎండదెబ్బకు 5 గురి మృతి

లాహోర్, జూన్ 8 - అక్కడ ప్రజలు వేసవికాలంలో అత్యంత సహనశీలత వేడిమిని చెప్పవలసివచ్చు. ఆ రోజున ఉష్ణోగ్రత 110 ఫారన్‌హైట్ డిగ్రీలు వున్నది.

వడదెబ్బకు, ఎండదెబ్బకు 5 గురు మృతి చెందారు. అనేకమంది వేడిమికి సొమ్మసిల్లి పడిపోయారు అని మొదట స్థానిక వార్తా సంస్థలు తెలియచేసినవి.

విచిత్రనాగలి

లోప్ రాకెట్టు జంట నాగలి:— దీనితో రోజుకు 2 యం. పెట్రోలు, నాగాలి, దుమ్ము భూములు గడ్డ లేకుండా దున్నవచ్చును.

వి. ఎం. తేవర్ అండ్ సన్స్, మేలూరు, మధురై జిల్లా, తమిళనాడువారిచే ఈ కొత్త రకపు లోప్ రాకెట్టు జంట నాగలి తయారు చేయబడినది. దీనితో జత ఎద్దులు కష్టం లేకుండా నల్లమట్టి, రేగడి, ఇసకమట్టి మరియు దుమ్ము నేలలో రోజుకు ఒకటిన్నర ఎకరములనుండి 2 ఎకరముల వరకు గడ్డ లేకుండా దున్నవచ్చును. ఈ కంపెనీవారు ఈ దిగువ ఉదహరించిన చోట్లలో క్యాంపులేసి చుట్టుప్రక్కల ప్రాంతములలో భూమిని దున్ని రైతులకు చూపించెదరు:—

10.6.71 గుడివాడ	హోటల్ బృందావన్‌లాడ్జి (బస్సు స్టాండ్ వద్ద)
11.6.71 మచిలీపట్నం	ఇంద్రభవన్, బస్ స్టాండ్ ఎదురు.
12.6.71 భీమవరం	బృందావన్‌లాడ్జి
13.6.71 పాలకొల్లు	టూరిస్ట్ హోం.
14.6.71 అమలాపురం	గాయత్రిలాడ్జి.
15.6.71 నిడదవోలు	న్యూపైలూరు కేఫ్ లాడ్జి.
16.6.71 తణుకు	అజంతా బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
17.6.71 తాడేపల్లిగూడెం	శ్రీరామా గెస్ట్ హౌస్.
18.6.71 ఏలూరు	వసంతమహల్.

ఇతర వివరములకు : వి. యం. తేవర్ అండ్ సన్స్, రింగు రోడ్డు, పట్టాభిపురం, గుంటూరు-4.

గమనిక : నాగలి సరిగా పనిచేయలేదనిన సదరు నాగలి వాపసు తీసుకొని పైకం చెల్లించెదరు. ఈ అవకాశము డిశంబరు 71 వ నెల వరకు ఇవ్వబడును.

RAJASTHAN STATE LOTTERIES

రోజు వారి డ్రా ఫలితములు

డ్రా తేదీ: 6—6—1971

రు. 5,000 ప్రైజు టికెట్ నెం. B 562865

రు. 1000 ప్రైజు పొందిన 4 నెంబర్లు
C 552733 D 577165
E 460953 A 424103

ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున 20 కన్‌సోలేషన్ ప్రైజులు

ప్రత్యేక పీక్లీ బహుమతి రు. 7,000 టిక్కెట్ నెం. B 084114

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

దావలి

వినోదాగ్రేసరులు, తణుకు. సీరియల్ నెం 13

(1) నిజం (2) బ్రతుకు (3) దేవుడెరుగు (4) తేనెపట్టు (5) స్త్రీల (6) బైరాగి (7) డబ్బు (8) పేదవారి (9) భ్రమించే (10) గుండెలదాకు (11) దారిద్ర్యం (12) కృష్ణ (13) స్త్రీ.

చర్మ వ్యాధులు

ఆర్. శంకర నారాయణన్ బి. ఎ., బి. ఎల్. వద్ద విధానంలో విస్తృత పరిశోధనలు జరిపి ఇగ్జిమా, చర్మంపై పొట్టులు, రక్త కారుట, స్పోరిసిస్, (స్కాలీ ఫార్మేషన్), పైర్రు జ్ఞానం లేకపోవుట, నల్లమచ్చలు యింకా అనేక దీర్ఘ చర్మవ్యాధులకు విశిష్టమైన చికిత్స లను కనుపెట్టారు. రోగులు ఆయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని మందులు తీసుకోవచ్చును.

గమనిక: ఆయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో వ్రాసి మందులను పోస్టుద్వారా తెప్పించుకోవచ్చును.

మదనపల్లి 9—6—71 హోటల్ అశోక్, బస్సుస్టాండ్ దగ్గర.
కడప 10—6—71 లాడ్జ్ ఛాంబర్స్, కలెక్టర్స్ ఆఫీసు ఎదుట.
కర్నూలు 11-6-71 చంద్ర లాడ్జి, పార్క్ రోడ్.
మచిలీపట్నం 13-6-71 ఇంద్రభవన్ హోటల్.
తాడేపల్లిగూడెం 14-6-71 శాంతి నివాస్ హోటల్, రైల్వే స్టేషన్ దగ్గర.
కాకినాడ 15-6-71 ఉడిపి లాడ్జి,
రాజమండ్రి 16-6-71 శాంతి నివాస్ హోటల్.
విశాఖపట్నం 17-6-71 హోటల్ విశాఖ.
గుంటూరు 19-6-71 ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
పీరాల 20-6-71 జీవన్ లాడ్జి.
ఒంగోలు 21—6—71 హోటల్ అభిలాష్, పెయిన్ రోడ్.
నెల్లూరు 22-6-71 శ్రీకోమల లాడ్జి.
తిరుపతి 23—6—71 హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గర.

ANANDA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)